18 . 11. 2025

# వెలుతురు

VELTHURU TELUGU DAILY

మంగళవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 169 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## సౌదీ రోడ్డు ప్రమాదం

ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ,నవంబర్ 17( వెలుతురు):** మక్కా యాత్రకు వెళ్లిన పలువురు భారతీయ యాత్రికులు మదీనాలో రోడ్డు ప్రమాదానికి గురై పెద్ద సంఖ్యలో యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం

## డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు

- ప్రజాపాలన వారోత్సవాల అనంతరం నోటిఫికేషన్
- కేబినేట్‌లో మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్
- ప్రజాపాలన వారోత్సవాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం



**హైదరాబాద్,నవంబర్17( వెలుతురు):** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో

## ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

- అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం
- అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం



**హైదరాబాద్,నవంబర్ 17( వెలుతురు):** సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్

# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం






**హైదరాబాద్,నవంబర్17( వెలుతురు):** సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో

## డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు

## మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత

## సౌదీ ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

సంతాపం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్



యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో



## సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

- వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి



## పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

స్పీకర్ తీరును తప్పుపట్టిన సుప్రీం

నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం

**న్యూఢిల్లీ,నవంబర్17( వెలుతురు):** తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది.



## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం



- రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
- బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ
- పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నార్
- కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు

**హైదరాబాద్,నవంబర్17( వెలుతురు):** పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ

## బీహార్‌లో బిజెపి ఓట్ చోరీ సుస్పష్టం

- ఓట్లు వచ్చినా సీట్లు తగ్గిన మహాకూటమి
- ఓట్లు తగ్గినా సీట్లు బిజెపికి పెరిగాయి
- గాంధీభవన్ ముందు యూత్ కాంగ్రెస్ నిరసన
- పిసిసి చీఫ్ మహేశ్, మంత్రి పొన్నం విమర్శలు



**హైదరాబాద్,నవంబర్ 17( వెలుతురు):** బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే కూటమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం

ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు

## పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

- ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు
- సిసిఐ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు
- కేంద్ర,రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కెటిఆర్ విమర్శలు



**వరంగల్,నవంబర్17( వెలుతురు):** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# హెచ్ ఎం డి ఏ లో కన్సల్టెంట్ల హవా

## సుమారు డజ్జై మంది చెప్పిందే వేదం

## వాళ్ళు చెప్తేనే ఫైళ్లు ముందుకు

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 17:** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ లో అవినీతి రాజ్యమేలుతోంది. కన్సల్టెంట్లు చెప్పిందే వేదం అన్నట్లు తయారైంది వ్యవస్థ. వందలాది మంది ప్రైవేట్ కన్సల్టెంట్లు హెచ్ఎండీఏ శాసిస్తున్నారు. తద్వారా వేలకోట్ల రూపాయల ప్రభుత్వానికి గండి పడుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అండదండలతో ఇదంతా జరుగుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ యంత్రాంగం తో సంబంధం లేకుండా నేరుగా వారితోనే కుమ్మక్కై దందాలు చేస్తున్నట్లు సమాచారం. కన్సల్టెంట్ జనార్ధన్ తో కలిసి ఉదయ్ సింహ కనుసన్నులలో హెచ్ఎండీఏ లో కోట్ల రూపాయల ఫైళ్లకు అనుమతి ఇస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. డబ్బులు ఇస్తేనే బాధితులకు న్యాయం జరిగే పరిస్థితి నెలకొంది. కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న నాటినుండి ఇదే తంతు కొనసాగుతోంది. అందులోను ప్రభుత్వాన్ని బద్నామ్ చేసేలా పైనుండి అనుమతి వస్తే తప్ప పనిచేసే పరిస్థితి లేదని బాహటంగా చెప్పడంతో సర్కార్ ఇరకాటంలో పడుతుంది. ప్రభుత్వానికి అత్యధికంగా ఆదాయం సమకూరే ఇలాంటి శాఖలో ఈ తంతు జరగడం అందరిని విస్మయానికి గురి చేస్తుంది. హెచ్ఎండిఏలో అడ్మినిస్ట్రేషన్ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పింది.రెగ్యులర్ ఫైళ్లకు మోక్షం లభించడం లేదు. సగటున నాలుగు నుండి ఐదు నెలలు పెండింగ్ లో ఉంటున్నాయి.పైనుండి చెప్పించుకొనే పరిస్థితి సామాన్య ప్రజలకు లేకపోవడంతో నెలల తరబడి తమ ఫైళ్ల క్లియరెన్స్ కోసం నిరీక్షిస్తున్నారు. అందులో ఎక్కువ సంఖ్యలో పబ్లిక్ , చిన్న చిన్న వ్యాపారస్తులు ఉండటం గమనార్హం. కన్సల్టెంట్ జనార్ధన్ , ఉదయ్ సింహ , జనార్ధన్ రెడ్డి లు ప్రభుత్వ ఆదాయానికి సంబంధించి వ్యవహారాలు తరువాత మాట్లాడొచ్చు ముందు తమ వాటా తేల్చాలని జనాలను ఒత్తిడి తెస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రభుత్వనికి కట్టిన టాక్స్ అంశంపై మాట్లాడిన జనంతో వాగ్వాదానికి దిగుతున్నట్లు సమాచారం.ఇదంతా తెలిసి కూడా కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ మౌనంగా ఉండటం దేనికి సంకేతం అంటున్నారు జనం.పైనుండి అనుమతి లేదంటు ఏంఎయుడి లో వందల ఫైళ్లను పెండింగ్ లో



పెట్టారు. దాదాపు ఆరు వందల ఫైళ్లలో ఇదే తరహా సమస్య తలెత్తితే ఇలంబర్తిని వెంటనే బదిలీ చేసింది ప్రభుత్వం.గతంలో ఎప్పుడు ఇంతలా విచ్చలవిడి తనం లేదు. గత బిఆరేస్ చిన్న చిన్న లే అవుట్లకు రుసుము వసూలు చేసి అనుమతులు ఇచ్చింది. కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు.



## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

- డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి
- డిసెంబర్ 13న సిఎండి కార్యాలయ ముట్టడి
- ఖమ్మం జాగృతి బాటలో కవిత వెల్లడి

జనరల్ వార్తలు
వెలుతురు

## ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

సమావేశమైంది. బాధితులకు అండగా నిలవాలని ఈ భేటీలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యేతోపాటు మైనార్టీ విభాగానికి చెందిన ఉన్నతాధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపాలనీ కేబినెట్ నిర్ణయించింది. బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబసభ్యులకు చెందిన ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది మరణించారు. వీరంతా హైదరాబాద్ వాసులని తెలంగాణ హజ్ కమిటీ ఒక ప్రకటన వెల్లడించింది. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని తెలిపింది. హైదరాబాద్‌లోని మొత్తం 4 ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నవంబర్ 9వ తేదీన వీరంతా ఉమ్రాకు బయలుదేరి వెళ్లారు. క్కా యాత్ర పూర్తి చేసుకుని వారంతా మదీనాకి వెళ్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

## సౌదీ రోడ్డు ప్రమాదం

చేశారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'మదీనా రోడ్డు ప్రమాదంలో భారతీయులు మృత్యువాత పడటం బాధాకరం. ఈ ప్రమాదంలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబసభ్యులకు నా ప్రగాఢసానుభూతి. గాయపడ్డ వారు అత్యంత త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. రియాద్‌లో ఇండియన్ ఎంబసీ, జెడ్డాలోని కాన్సులేట్ సాయం అందిస్తున్నాయి. భారత అధికారులు సౌదీ అధికారులతో ఈ ప్రమాదం గురించి ఎప్పటికప్పుడు చర్చిస్తూ ఉన్నారు' అని అన్నారు. కాగా, సోమవారం తెల్లవారు జామున భారతీయ యాత్రికులు మక్కాలో ప్రార్థనలు ముగించుకుని బస్సులో మదీనా వెళుతూ ఉన్నారు. వారు ప్రయాణిస్తున్న బస్సు 1.30 గంటల ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. పెద్ద సంఖ్యలో యాత్రికులు సజీవ దహనం అయ్యారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు.

## పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

**ఖమ్మం,నవంబర్ 17( వెలుతురు):**

డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ఖమ్మం జిల్లాలో జాగృతి బాటలో కవిత ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని... డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కొట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు. సింగరేణి కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలని కవిత సూచించారు.

## బీహార్‌లో బిజెపి ఓట్ చోరీ సుస్పష్టం

జరగాలన్నారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్ని చైతన్య వంతం చేసే విధముగా ఉందని కొనియాడారు. ఓట్ చోరీపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఓటు విలువ తెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులకు తెలియని విషయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెలవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బీహార్ లో ఎన్డీయే కూటమికి సీట్లు గెలుచుకుందన్నారు. దేశ భవిష్యత్ కి విఘాతం కలిగించే విధంగా ఓట్ చోరీ ఉందన్నారు. ఓట్ శాతం మహాఘూట్ బంధన్ కి ఎక్కువ వస్తే.. ఎన్డీయే కూటమికి సీట్లు పెరిగాయని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. సెక్యులర్ ఓట్లను తొలగించారు.. ఓట్ చోరీ తో రాజ్యాంగానికి తూట్లు.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీరు తెన్నులు శోచనీయం.. అధికార బిజెపికి అనుకూలంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పని చేస్తుంది. దేశం బాగుపడాలంటే ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవశ్యకత ఉంది.. అధికారం పరమావధిగా మోడీ అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారు.. బీహార్ ఎన్డీయే కూటమి గెలుపు అప్రజాస్వామికం.. ఓట్ చోరీ గురించి 8 ఏళ్ల క్రితమే పోరాడాం.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బీజేపీకి ఫ్రంట్ ఆర్గనైజర్ గా పనిచేస్తుంది.. రేపటి నుంచి తెలంగాణలో ఓట్ చోరీ సంతకాల సేకరణ ముమ్మరంగా జరుగుతుంది.. తెలంగాణలో సర్ పేరిట ఓట్లు తొలగించే ప్రమాదం పొంచి ఉందని టీపీసీసీ చీఫ్ వ్యాఖ్యానించారు. భాజపా అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతోందని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపనున్నట్లు చెప్పారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నంతో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శక్తివంతంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. దేశవ్యాప్తంగా ఓటుచోరీపై నిరసనలు ఉద్భృతం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చెప్పారు. అలాగే, సౌదీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన యాత్రికులకు యూత్ కాంగ్రెస్ నివాళులులు అర్పించింది.

## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు ఛేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు.

విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

## డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు

కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం.. అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. బిసి రిజర్వేషన్ల వ్యవహారంతో ఆగిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఉంటుందని పేర్కొంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ ఉంటాయని మంత్రివర్గ భేటీ స్పష్టం చేసింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. వారోత్సవాల సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ సహా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల తరవాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గ భేటీలో చర్చించినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంనే లోకల్ బాడీ ఎలక్షన్‌లలో పునరావృతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి 20 నెలలు పూర్తయ్యాయి. ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై హైకోర్టు, సుప్రీం కోర్టు వ్యతిరేకంగా తీర్పు నిచ్చాయి. రిజర్వేషన్లు 50శాతం దాటరాదన్న నిబంధనలను పాటించాలని సూచించాయి. మొత్తానికి డిసెంబర్‌లో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేయొద్దని.. వీలైనంత తర్వగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించింది మంత్రివర్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ప్రజాపాలన వారోత్సవాలతో గ్రామ స్థాయి కేడర్‌లో మరింత ఉత్సాహం నింపి స్థానిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని భావిస్తున్నారు.

## పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది. తీసిన పత్తిని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్ధతు ధర రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు. రైతుల కు మద్దతు ధర కోసం బీఆర్ఎస్ నిరసనకు దిగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని.. నీళ్లు బంద్ చేస్తాం, పెన్షన్లు బంద్ పెడతామని బెదిరించారని మరో బీఆర్ఎస్ నేత రాజయ్య ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. పత్తి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దొంగే దొంగా అన్నట్టుగా రేవంత్ పాలన ఉందనిమండిపడ్డారు. పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు.

నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్ధతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు

### సౌదీ అరేబియాలో
## ఘోర బస్సు ప్రమాదం

సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## సౌదీ ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.

## సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సి అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహాకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష


**ఢాకా,నవంబర్ 17( వెలుతురు):**



ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయం లోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం చేసుకున్నారు. రాజకీయాలకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే కూతురు ఉన్నారు. 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా, ఆమె చిన్న చెల్లెలు రెహానా మాత్రమే బతికి బయటపడ్డారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆరు సంవత్సరాల తర్వాత 1981 మేలో బంగ్లాదేశ్‌కు హసీనా తిరిగొచ్చారు. దేశానికి రాకముందే ఆమెను అవామీ లీగ్ పార్టీ తమ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దేశానికి తిరిగి వచ్చే సరికే హసీనా ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా ఆమె కోసం వేచి చూస్తున్నారు. హత్యకు గురైన అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ భార్యే ఈ ఖలీదా. వీరిద్దరే తమదైన సిద్ధాంతాలు, పోరాటాలతో మూడు దశాబ్దాల పాటు బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రను రచించారు. హసీనా మొదటిసారి 1996లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2001లో అధికారం కోల్పోయారు. 2008లో భారీ విజయం సాధించి సుదీర్ఘ పాలన మొదలుపెట్టారు. 2014, 2018 ఎన్నికల్లోనూ అవామీ లీగ్ పార్టీయే గెలిచింది. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ కాలం పాలించిన మహిళా నేతల్లో ఒకరిగా చరిత్ర సృష్టించారు. ఆమె పాలనలో బంగ్లాదేశ్ చాలా వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించింది. పద్మా వంతెన వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పేదరిక నిర్మూలనలో దేశం పురోగమించింది. బంగ్లాదేశ్ ప్రపంచ వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా మారింది. ఈ ప్రశంసలతో పాటే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు.

# సౌదీ దుర్ఘటన పట్ల కేంద్రం ప్రత్యేక దృష్టి

- సౌదీ ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తున్న కేంద్ర హోం, విదేశాంగ శాఖ అధికారులు
- ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిన కేంద్రం
- సౌదీలోని భారత దౌత్య కార్యాలయంు దుర్ఘట బాధిత కుటుంబాలకు తక్షణ సహాయ ఏర్పాట్లు చేస్తోంది
- మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను అన్ని విధాలా ఆదుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడి



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 17:**
మక్కా నుంచి మదీనాకు ప్రయాణిస్తున్న భారతీయ యాత్రికుల బస్సు బదర్-మదీనా మధ్య ముఫరహత్ ప్రాంతంలో డీజిల్ ట్యాంకర్ ను ఢీకొట్టిన ఘటనలో 42 మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల కేంద్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు సంబంధించి బాధితులకు సహాయం అందించేందుకు కేంద్రం యుద్ధ ప్రాతిపదికన రంగంలోకి దిగింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధితులకు, మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయక చర్యలను సౌదీలోని భారత దౌత్యవేత్తలు ప్రారంభించారు. కరీంనగర్ పర్యటనలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ దుర్ఘటనపట్ల తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడారు. హోంమంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతోనూ మాట్లాడారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సౌదీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని సౌదీలోని భారత దౌత్యవేత్తలు తక్షణ సహాయక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 24ఐ7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 8002440003 (టోల్-ఫ్రీ), 0122614093, 0126614276, 0556122301 పేరిట హెల్ప్‌లైన్ ను ఏర్పాటు చేశామని, సహాయక సహకారాల కోసం ఆయా నెంబర్లకు ఫోన్ చేస్తే తగిన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ సౌదీ దుర్ఘటనలో బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందిస్తాం. బాధితులకు సహాయర్థం పైన పేర్కొన్న టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని కోరారు. మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుడిని ప్రార్థించారు. భవిష్యత్తులో యాత్రికుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్ ఫలితాలు విడుదల

- విడుదల చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్,నవంబర్ 17( వెలుతురు):**
వివిధ విభాగాల్లో 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ - ఎఎ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షా ఫలితాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఈ పోస్టులకు ఎంపికైన వారి జాబితాను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా విడుదల చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ అభ్యర్థుల జాబితాను అందుబాటులో ఉంచింది. ఈ ఉద్యోగాలకు పరీక్ష రాసిన అభ్యర్థులు ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. తెలంగాణ వైద్యారోగ్య శాఖలో 1,284 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా.. 24,045 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టులకు సంబంధించి పరీక్షను 2024, నవంబర్ 10వ తేదీన నిర్వహించారు. మొత్తం 23,323 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి.. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసిన ప్రభుత్వం.. తాజాగా ÷నైల్ మెరిట్ లిస్ట్(ఉద్యోగానికి ఎంపికైన వారి జాబితా)ను విడుదల చేసింది. కొత్తగా ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బోధనాస్పత్రులు, జిల్లా, ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించనున్నారు.

# కొమురవెల్లి మల్లన్న కల్యాణం, జాతరను ఘనంగా నిర్వహించాలి

- ఎండోమెంటు ఉన్నతాధికారులకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దిశానిర్దేశం
- డిసెంబర్ 14 ఉదయం 10.45 గంటలకు మల్లన్న కల్యాణం, 18 జనవరి 2026 నుండి 10 (ఆది)వారాలపాటు, 16 మార్చి 2025 వరకు జాతర నిర్వహణకు నిర్ణయం
- భక్తుల సౌకర్యార్థం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశం
- దేవాదాయ శాఖ, ఇతర నిధులతో ఆలయ అభివృద్ధికి చేపడుతున్న పనుల పై మంత్రి సురేఖ ఆరా
- సెక్రటేరియట్ లోని దేవాదాయ మంత్రి శాఖ ఆఫీసులోని కాన్ఫరెన్స్ హాల్ లో సిద్ధిపేట జిల్లా అధికారులతో మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్
- మల్లన్న జాతర, కళ్యాణం పోస్టర్ రిలీజ్ చేసిన మంత్రి సురేఖ
- రివ్యూలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎండోమెంటు ఉన్నతాధికారులు శైలజ రామయ్యర్, హరీష్







**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 17:**
తెలంగాణ రాష్ట్రం సిద్ధిపేట జిల్లా చేర్యాలలోని శ్రీ కొమురవెల్లి మల్లన్న కల్యాణం, జాతరలను తెలంగాణ ఆధ్యాత్మిక సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వైభవోపేతంగా నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వేలాదిగా జాతరకు తరలివచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని ఏ చిన్న పొరపాటు తలెత్తకుండా పటిష్టమైన కార్యాచరణతో ఏర్పాట్లు చేయాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లోని దేవాదాయ ధర్మాదాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి సురేఖ సిద్దిపేట జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశం కంటే ముందు మల్లన్న జాతర, కళ్యాణం పోస్టరును మంత్రి సురేఖ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి(జనగామ), ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్?, సిద్దిపేట కలెక్టర్ హైమావతి, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), ఆర్డివో, కొమురవెల్లి ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్, ఆర్టిసి డిపో మేనేజర్, డిఎంహెచ్ఓ, డిపిఓ, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, ఫైర్, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ తదితర శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. రివ్యూ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి సురేఖ మాట్లాడుతూ.., గత సంవత్సరం కంటే మరింత వైభవోపేతంగా మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతరను నిర్వహించనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం జాతర, కళ్యాణం నిర్వహించిన సమయంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సారి అవి రాకుండా చూడాలని సూచించారు. డిసెంబర్ 14 ఉదయం 10.45 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణాన్ని, జనవరి 18 నుండి 10 వారాలపాటు మార్చి 16 వరకు జాతరను నిర్వహించేందుకు నిర్ణయించినట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ఈ దిశగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని పోలీస్, విద్యుత్, వైద్యారోగ్యం, ఆర్టీసి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కల్యాణాన్ని వీక్షించి, స్వామి అమ్మవార్లను దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యేందుకు వీలుగా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ కలెక్టర్ ను నిర్దేశించారు. గత సంవత్సరం జరిగిన జాతర, కళ్యాణం అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కల్యాణ వేదికను విశాలంగా తీర్చిదిద్దాలని ఎండోమెంటు అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమ్మవార్లు బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలకు కిరీటాల తయారీ పనుల పై మంత్రి సురేఖ వివరాలు పూర్తిగా తెలుసుకున్నారు. రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు కల్యాణోత్సవానికి, జాతరకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే పరిస్థితులున్నందున ఈ దిశగా చర్యలు చేపట్టాలని సిద్దపేట డిపో మేనేజర్ కు మంత్రి సురేఖ సూచించారు. భక్తుల క్యూలైన్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, సిసి కెమరాల నిఘా, వివిఐపిలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు, భక్తులకు దారులను తెలిపేలా సైన్ బోర్డులు, తాగునీటి సదుపాయం, మెడికల్ క్యాంపు, లాక్టేషన్ గదులు తదితర ఏర్పాట్లు చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. జాతర సమయానికి వేసవి కాలం రానుండటంతో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, నడిచే మార్గాల్లో మ్యాట్లు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు బ్యాటరీ వాహనాలు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను సంపూర్ణంగా నిషేధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతర ను విస్తృతంగా జనంలోకి వెళ్ళేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. భక్తులకు సాయపడేలా అవసరమైన చోట వాలంటీర్లు, ఆశా కార్యకర్తల సేవలను వినియోగించుకునేలా కార్యాచరణను రూపొందించాలని సూచించారు. స్వామివారి ప్రసాదం తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మంత్రి అధికారులకు సూచించారు. జాతర జరుగుతున్నన్ని రోజులు సాయంత్రాల్లో కళాబృందాలచే ఒగ్గుకథ వంటి జానపద కళారూపాలను ప్రదర్శించేలా సాంస్కృతిక శాఖకు ఆదేశాలివ్వాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. కల్యాణోత్సవానికి వారం రోజుల ముందే సర్వసన్నద్ధంగా వుండేలా కార్యాచరణను వెంటనే అమలుపరచాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు.కల్యాణంతో పాటు, జాతర జరిగినన్ని రోజుల దేవాలయాన్ని దేదీప్యమానంగా ముస్తాబు చేయడంతో పాటు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. ఈ సారి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం కనిపిస్తున్న తరుణంలో వైద్య శాఖ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలున్న భక్తులు సైతం వచ్చే అవకాశం ఉందని... అందుచేత ఏదైనా వారి ఇబ్బందులు జరిగితే, సీపీఆర్ చేసేందుకు డాక్టర్లను, పారామెడికల్ సిబ్బంది పక్కగా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆలయంలో... ఆలయ ఆవరణలో పరిశుభ్రత తప్పనిసరి అని... అందుకోసం అవసరమైతే పారిశుధ్య సిబ్బందిని ప్రత్యేకంగా అపాయింట్ చేసుకోవాలని కలెక్టర్ కు చెప్పారు.

దేవాదాయ శాఖ మంత్రి సురేఖ అక్క మల్లన్న భక్తురాలుః పల్లా రాజేశ్వర్ రెడ్డి

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ మల్లన్నస్వామి భక్తురాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రివ్యూ మీటింగులో పాల్గొన్న ఆయన... ఈ సందర్భంగా మాట్లాడుతూ... మంత్రి సురేఖ చాలా భక్తి కల్గిన మంత్రి అని ఉద్ఘాటించారు. ఆమె జాతర సమయంలోమల్లన్న పట్నాలు వేసుకుంటూ తన భక్తిని స్వామివారి పట్ల ప్రదర్శిస్తారని చెప్పారు. దాంతోపాటు, వైద్య సిబ్బందిని చేర్యాలతోపాటు దగ్గరలో ఉన్న ఆసుపత్రుల నుంచి తీసుకొచ్చి జాతర జరుగుతున్న రోజులు భక్తులకు వైద్య సేవలు అందించాలన్నారు.

జాతర వారములు:

| | |
|---|---|
| 18-01-2026 | మొదటి ఆదివారం |
| 25-01-2026 | రెండో ఆదివారం |
| 01-02-2026 | మూడో ఆదివారం |
| 08-02-2026 | నాలుగో ఆదివారం |
| 15-02-2026 | ఐదో ఆదివారం |
| 15-02-2026 | మహాశివరాత్రి |
| 22-02-2026 | ఆరొవ ఆదివారం |
| 01-03-2026 | ఏడో ఆదివారం |
| 08-03-2026 | ఎనిమిద ఆదివారం |
| 15-03-2026 | తొమ్మిది ఆదివారం. |

# యువతా రాజకీయాల్లోకి రా

- నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కండి
- లేనిపక్షంలో రాజకీయ కుటుంబ వారసత్వమే కొనసాగే ప్రమాదముంది
- సర్దార్ వల్లభాయి పటేల్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది
- యువతకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు
- సౌదీ అరేబియా బస్సు ఘోర ప్రమాదంపట్ల దిగ్భ్రాంతి
- సౌదీ ప్రభుత్వంతో కేంద్రం సంప్రదింపులు చేస్తోందని వెల్లడి
- ఆ కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా
- కరీంనగర్ లో వేలాది మందితో సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి
- వేలాది మంది యువత, విద్యార్థులతో కలిసి పాదయాత్ర చేస్తున్న బండి సంజయ్




**కరీంనగర్ వెలుతురు నవంబర్ 17:**
సర్దార్ వల్లభాయి పటేల్ ఆశయాలను నెరవేర్చేందుకు నేటి యువత రాజకీయాల్లోకి రావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి రాకుంటే దేశాన్ని కుటుంబ వారసత్వ రాజకీయాలు పట్టి పీడించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశానికి ఏ మాత్రం మంచి పరిణామం కాదన్నారు. వారసత్వ రాజకీయాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర వ్యతిరేకమన్నారు. ప్రపంచంలో నెలకొన్న పోటీ, ఎదురవుతున్న సవాళ్లను భారత్ అధిగమించాలంటే తప్పనిసరిగా యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి ఉత్సవాల నేపథ్యంలో సోమవారం రోజున కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాల నుండి నిర్వహించిన పాదయాత్రలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు, యువత హాజరై సంజయ్ తోపాటు నడిచారు. వారందరితో కలిసి పాదయాత్ర చేస్తూ బండి సంజయ్ ముందుకు సాగారు. అంతకుముందు పాదయాత్ర ఆరంభంలో టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... భారత దేశ ఐక్యత కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మహనీయుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయిపటేల్. దేశంలోని 560 సంస్థానాలను ఒకే జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడు. పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేసిండు. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా మారేది. ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి 'ఆపరేషన్ పోలో' (అంటే పోలీస్ యాక్షన్) పేరుతో నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. దేశంలో ఆధునిక సివిల్ సర్వీసెస్ (IAS, IPS) వ్యవస్థను స్థాపించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. క్రమశిక్షణ, నిష్ఠ, ధైర్యం, పరిపాలనా దీక్షత ఆయనకున్న ప్రధాన లక్షణాలు. అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్ధాంతాలను కొనసాగించాలనే మహత్తర ఆశయంతో ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ గారి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు "సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి ఎంపీలు, కేంద్ర మంత్రులు పాదయాత్రలు చేస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు కరీంనగర్ లో "సర్దార్ఏ150 ఐక్యతా మార్చ్" పేరిట జరిగే పాదయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉంది. సర్దార్ పటేల్ ఈ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్పూర్తిని నింపాలని మీడియాను, సోషల్ మీడియా వారియర్స్ ను కోరుతున్నా. దేశం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, విమర్శలు వచ్చినా వెనకడుగు వేయకుండా కఠిన నిర్ణయం తీసుకునే గుండె ధైర్యం పటేల్ సొంతం. దేశం ఫస్ట్.... ఆ తరువాత వ్యక్తిగతం అనేది ఆయన తత్వం. నేటి యువతకు పటేల్ స్పూర్తిదాయకం. ఆయనలోని ఆలోచనలు, ఆశయాలను, క్రమశిక్షణ, దేశభక్తిని ఈనాటి యువత అలవర్చుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా సర్దార్ పటేల్ ఆశయాల సాధన కోసం నేటి యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే యువత తమ కెరీర్ ను కేవలం ఉద్యోగాలు, వ్యాపారాలకు, విదేశాలకు వెళ్లడానికే పరిమితం చేయడంవల్ల దేశానికి నష్టం జరుగుతోంది. ఆధునిక టెక్నాలజీ, ఇన్నోవేషన్ నెమ్మదిస్తుంది. కుటుంబ రాజకీయ నేపథ్యం పెరుగుతోంది. రాజకీయ నేతల వారసులే మళ్లీ రాజకీయ ప్రతినిధులుగా వస్తూ వారసత్వ రాజకీయాలను పెంపొందిస్తున్నారు. భవిష్యత్తులో ప్రపంచ పోటీలో భారత్ వెనుకబడే ప్రమాదముంది. ఉద్యోగాలు, స్కిల్స్ వంటి యువత ఎదుర్కొనే సమస్యలకు ఆశించిన స్థాయిలో పరిష్కారమయ్యే అవకాశాల్లేవు. యువత ప్రాతినిధ్యం లేని నవ భారతాన్ని ఊహించుకోలేం. ఇప్పటికే యువత చాలా మంది తెలిసీ తెలియక డ్రగ్స్, మద్యం, పబ్ కల్చర్ వంటి వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులకు భారమై తీరని వేదనను మిగిలిస్తున్నారు. ఆ పరిస్థితి రాకూడదంటే చురుకైన యువత రాజకీయాల్లోకి రావాలి. అట్లాగే సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ఘోర ప్రమాదంలో 42 మంది భారతీయులు మరణించినట్లు సమాచారం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యా. అందులో 18 మంది తెలుగు వాళ్లు కూడా ఉన్నట్లు తెలిసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే సౌదీ ప్రభుత్వంతో మాట్లాడుతున్నారు. ఆ కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటాం. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందిస్తాం. మరణించిన కుటుంబాలకు నా ప్రగాఢ



# సంపాదకీయం.. గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !



తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగమించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

## 19న అన్నదాత సుఖీభవ కింద నిధులు జమ

**- కడప జిల్లా కమలాపురంలో చంద్రబాబు అందచేత**

**- అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్నాయుడు**

**అమరావతి,నవంబర్17( వెలుతురు):**

ఈనెల 19న రెండోవిడత అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. అదేరోజు కేంద్రం పిఎం కిసాన్ పథకం కింద రెండు వేలు విడుదల చేయనుంది. దీంతో రాష్ట్రం కూడా ఐదువేలు తమవంతుగా విడుదల చేయనుంది. ఈ నెల 19న 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతున్న విషయం తెలిసిందే. అదే రోజు పీఎం కిసాన్ పథకం కింద నిధులను కేంద్రం విడుదల చేయనుంది.ఈ నెల 19న వైయస్సార్ కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి రైతుల ఖాతాల్లో నిధులను జమచేయ నున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలుపై వ్యవసాయ శాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ జేడీలకు మంత్రి దిశానిర్దేశర చేశారు. అలాగే.. అర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్‌పీసీఏలో ఇన్ యాక్టివ్‌గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడత 46,62,904 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ విడతలో రాష్ట్రం వాటా రూ.5 వేలు, కేంద్రం వాటా రూ.2 వేలు మొత్తం రూ .7 వేలు అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లోకి జమకానున్నాయి. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేయనున్నాయి.

## నేడు టిటిడి ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

**- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం**



**తిరుమల,నవంబర్17( వెలుతురు):**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం విడుదల చేయనుంది. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఆసక్తి కలిగిన భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా విడుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది.అదేవిధంగా అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లను నవంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను నవంబర్ 25న ఉదయం 10 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు. తిరుమల, తిరుపతిల్లో అద్దె గదుల బుకింగ్ కోటా మధ్యాహ్నం 3 గంటలకు జారీ అవుతుంది. భక్తుల వెబ్‌సైట్‌లోనే ఆర్జిత సేవలు, సేవా టికెట్లను బుక్ చేసుకోవాలని టీటీడీ వెల్లడించింది.

## బిజెపి, బిఆర్ఎస్ తీరుపై ప్రజల్లో ఆగ్రహం

**- ఉప ఎన్నిక ఫలితమే ఇందుకు నిదర్శనం**

**- కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు ఆత్మపరిశీలన చేసుకోవాలి**

**- కెటిఆర్ అతిగా ఊహించుకోవడం వల్లనే దెబ్బ**



**హైదరాబాద్,నవంబర్17( వెలుతురు):**

రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని భావిస్తున్న భారతీయ జనతా పార్టీ జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడం పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగిస్తోంది. గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లలో ఐదు శాతం వరకు తగ్గిపోవడం ఏమిటి? బీజేపీ ఈ దుస్థితికి అంతర్గత కలహాలు ప్రధాన కారణమని భావించ వచ్చు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. సిఎం రేవంత్ నేరుగా ప్రస్తావించిన సమస్యలపైనా ఎదురుదాడితో పక్కదోవ పట్టిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో రాష్ట్ర సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. పక్కరాష్ట్రం ఎపిలో బిజెపి నుంచి కేంద్ర మంత్రులు వచ్చి వాలుతున్నారు. చంద్రబాబు ఏది కోరితే అది చేసి పెడుతున్నారు. విజినరీ బాబు అంటున్నారు. విశాఖ ఉక్కు, అమరావతి, తుఫాన్ సాయం, పంటల కొనుగోళ్లు, మిర్చి రైతుల సమస్యలు ఇలా ఒక్కటేంటి..ఏది అడిగిన కాదనకుండా కేంద్రం ఎస్ సమాధానంతో సిద్దంగా ఉంది. తెలంగాణలో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్కపనీ కావడం లేదు. పనులన్నవి ప్రజలకు సంబంధించినవి. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత మాత్రాన ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఉండడం దారుణం కాక మరోటి కాదు. ఇకపోతే కేంద్రమంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కాంగ్రెస్‌ను తిడుతూ కూర్చోవడం తప్ప ఒక్కటంటే ఒక్కటి ప్రజలు గుర్తించే పనులు చేయడం లేదు. జూ÷–బలీహిల్‌లో అందుకే బిజెపి అడ్రస్ లేకుండా పోయింది. కేంద్రమంత్రిగా ఇది కిషన్ రెడ్డి సిగ్గుపడాల్సిన విషయం. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్‌లో వచ్చిన ఓట్లు 35 శాతం మాత్రమే. అప్పుడు బీఆర్ఎస్‌కు దాదాపు 44 శాతం ఓట్లు వచ్చాయి. అంటే, కాంగ్రెస్ కంటే దాదాపు 9 శాతం అధికం. గత ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 14 శాతం పైగా ఓట్లు వచ్చాయి. ఇప్పుడు 9 శాతంలోపే. ఈసారి బీజేపీ డిపాజిట్ కూడా కోల్పోయింది. 2023 ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్ పార్టీకి దాదాపు పదహారుశాతం ఓట్లు పెరిగాయి. అప్పటితో పోలిస్తే బీఆర్ఎస్, బీజేపీలకు కలిపి 11 శాతం ఓట్లు తగ్గాయి. ఇవన్నీ కాంగ్రెస్‌కు బదిలీ అయ్యాయని భావించాలి. గత ఎన్నికల్లో మజ్లిస్ పోటీ చేయగా, ఇప్పుడు ఆ పార్టీ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. దీంతో మరో ఐదుశాతం ఓట్లు కాంగ్రెస్ కు కలసి వచ్చాయి. అధికారంలో ఉన్న పార్టీలకు ఉప ఎన్నికల్లో కొన్ని అనుకూలతలు ఉంటాయి. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీకి 51 శాతం ఓట్లు లభించడం విశేషమే అని అంగీకరించాలి. ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి ఐదు శాతం వరకు అనుకూలతల వల్ల లబ్ధి చేకూరుతుంది. కాంగ్రెస్‌కు 16 శాతం వరకు పెరిగినందున ఆ విజయాన్ని గుర్తించవలసిందే. బిహార్ ఎన్నికల్లో అంచనాలకు మించి స్వీప్ చేసిన బీజేపీకి తెలంగాణలో ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ఆ పార్టీ అధిష్ఠానం ఆలోచించు కోవాలి. ఉత్తరాదిన తిరుగులేని శక్తిగా ఎదిగిన బీజేపీ దక్షిణాదిలో ఎందుకు ఆపసోపాలు పడుతోందో ఆలోచించుకోవాలి. ఇక్కడ జనం నాడిని ఎందుకు అందుకోలేకపోతున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తామే అధికారంలోకి వస్తామన్న అతి విశ్వాసంతో ఉన్న బీఆర్ఎస్‌కు జూబ్లీహిల్స్ ఫలితం గుణపాఠం కావాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు, ముఖ్యంగా కేటీఆర్ తక్కువగా అంచనా వేశారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రిని కేటీఆర్ తరచుగా కించపరుస్తూ రెచ్చగొట్టారు. రాజకీయంగా ఉండాల్సిన వైరాన్ని వ్యక్తిగత వైరంగా మార్చారు. రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గుర్తించడానికి కూడా బిఆర్ఎస్ నేతలు అంగీకరించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అంతులేని వ్యతిరేకత నిజమే అయితే జూబ్లీహిల్స్‌లో 51 శాతం ఓట్లు రావడం ఎలా సాధ్యం అని బీఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఓటమి తరవాత కేసీఆర్ కుటుంబం ఇంకా నేల మీదకు దిగి రాలేదని గ్రహించాలి. కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కే పరిమితం కావడంతో పార్టీలో అంతా తానే అన్నట్టుగా గత రెండేళ్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారు. అయినా ప్రజల అభిమానాన్ని మాత్రం ఆయన చూరగొనలేక పోతున్నారు. కేటీఆర్‌లో ఇంకా అహంభావం ఛాయలు పోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. 2023 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ గెలవలేదు. పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాలేదు. కొన్నిచోట్ల పోటీ కూడా చేయలేదు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నిక. కర్మ మనల్ని వెంటాడుతుందని కేటీఆర్ సొంత చెల్లి కవిత తాజాగా వ్యాఖ్యానించారు. గతంలో అహంభావంతో వ్యవహరించినందునే ఇప్పటి దుస్థితి అని తెలుసుకోకుండా ఇప్పటికీ త్వరలోనే అధికారంలోకి వస్తాం, మీ సంగతి తేలుస్తాం అని ప్రగల్భాలు పుకుతున్నారు. గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్‌లో 16 వేల ఓట్ల మెజారిటీతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ గెలవడానికి ఆంధ్రా మూలాలు ఉన్న ఓటర్లు కూడా కారణం. భారతీయ జనతా పార్టీతో పొత్తు పెట్టుకోవడానికి బీఆర్ఎస్ సిద్ధపడిందని కేసీఆర్ కుమార్తె కవిత బహిరంగంగా చెప్పిన తర్వాత ముస్లింలు బీఆర్ఎస్‌కు దూరమయ్యారని అనుకోవాలి. సిఎం రేవంత్ అన్నట్లుగా యూట్యూబ్ చానళ్లు పెట్టించి, వాటిల్లో అనుకూలంగా ప్రచారం చేయించుకుంటూ అదే నిజమని కేటీఆర్ భ్రమల్లో బతుకుతున్నారు. ప్రస్తుత ఉప ఎన్నిక సందర్భంగా కూడా బీఆర్ఎస్ అనుకూల సోషల్ మీడియా వేదికలు ఊదరగొట్టాయి. అయినా ప్రయోజనం కలగలేదు. మీడియా అయినా, సోషల్ మీడియా అయినా రాజకీయ పార్టీలకు కొంత నష్టం చేయగలవే గానీ, ఎన్నికల్లో ఏదో ఒక పార్టీని గెలిపించలేవు. కేటీఆర్ ఇదే వైఖరితో ఉంటే భవిష్యత్తులో కూడా ఫలితాలు ఇంతకు భిన్నంగా ఉంటాయని భావించలేం. కేసీఆర్ క్రియాశీలంగా వ్యవహరించలేకపోతే బీఆర్ఎస్ పరిస్థితి మరింతగా దిగజారడం ఖాయం.


## పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు

**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ఆపరేషన్ సక్సెస్**

**అభినందనలు తెలిపిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్**

**అమరావతి,నవంబర్17 ( వెలుతురు):**

పోలీసులకు సైతం సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసుబృందం, హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమవడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సంతోషం వ్యక్తంచేశారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో తాజాగా సినీ ప్రముఖులు హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. వారంతా పోలీసుశాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలో పవన్‌కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలు విడుదలైన రోజే ఆన్‌లైన్‌లోకి వచ్చేస్తున్నాయి. దీనివల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహాయజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు. పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్‌సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సైతం సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసుబృందం చేసిన ఆపరేషన్ విజయ వంతమైంది. ఈ ఆపరేషన్‌లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వి.సి.సజ్జనార్‌కి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. బెట్టింగ్ మాఫియా, పోంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక



దృష్టి కేంద్రీకరించి, వాటివల్ల ప్రజలు ఏవిధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో చైతన్యపరుస్తున్నారు. పోంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏవిధంగా మోసానికి గురై నష్టపోతున్నారో ఆయన ఓ సందర్భంలో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్‌ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోన్రూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయని పవన్‌కల్యాణ్ ప్రశంసించారు. పైరసీతో సినీరంగానికి చాలా నష్టం జరిగిందని, దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియాకు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

# పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి

- ప్రతీ రైతు దగ్గర 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి
- లేనిపక్షంలో రైతులతో కలిసి త్వరలోనే ఆందోళనలు చేపడతాం
- బిఆర్ఎస్ యువ నాయకులు పోలే అశోక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక



**వెలుతురు, కల్వకుర్తి నవంబర్ 17 :** పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ వెల్దండ మండల నాయకులు పోలే అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేర కు సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతు నుండి 12 క్వింటాళ్ల పత్తిని కొ నుగోలు చేయాల్సి ఉండగా సీసీఐ కేంద్రాలు 7 క్వింటాళ్లు మాత్రమే కొ నుగోలు చేస్తామని చెప్పడం సరైన ది కాదన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ 7 క్వింటాళ్లు పరిమితం చేశారని మిగతా పంటను ఎవరు కొంటా రని ప్రశ్నించారు. మధ్య దళారుల దోపిడీ కి రైతులను గురి చేయడానికే ఇటువంటి పద్ధతులు అనుసరిస్తున్నారని ఆయన వి మర్శించారు. తేమ శాతం పేరుతో రైతుల ను ఇబ్బందులకు చేస్తున్నారని, విదేశాల నుండి దిగుమతుల ను ప్రోత్సహిస్తే దేశం లోని స్వదేశీ రైతులు గిట్టుబాటు ధర రాక ఇబ్బందుల పాలవుతున్నారన్న విషయం ప్రభుత్వాలకు తెలియదా అని ప్రశ్నించా రు. ప్రతీ రైతు దగ్గర 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసే విధంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులను కలుపుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు నిరసనలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు రగ్గులు ఇవ్వాలి,వేడి నీటి కోసం గ్రీజర్లను ఏర్పాటు చేయాలి

- సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 17:** చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులకు తక్షణమే రగ్గులు పంపిణీ చేయాలని అంతేగాక స్నానానికి వేడి నీటి కోసం గ్రీజర్లను ఏర్పాటు చేయాలనీ కోరుతూ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని వసతి గృహాలలో గురుకులాలు, కేజీబీవీలో చదువుకునే విద్యార్థులు చలికి వణికి పోతున్నారని గదులకు తలుపులు కిటికీలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడడమే గాకుండా ఇంకా కొన్నిచోట్ల బెడ్లు లేక బండలపైనా దుప్పట్లు పరచుకుని పడుకుంటున్నారని అన్నారు. వణికించే చలిలో విద్యార్థులు చల్లని నీటితో స్నానం చేయలేక కష్టతరంగా మారిందన్నారు.

# రక్ష సేవా సంస్థ ద్వారా అందించిన నంది అవార్డు గ్రహీత మంజూష



**బషీర్ బాగ్ వెలుతురు 17 నవంబర్ :** ఖమ్మం జిల్లా వైరా మండలం అన్నగుర్తి గ్రామానికి చెందిన కంచర్ల వెంకటి , మేరమ్మ దంపతులకు 1987లో కంచర్ల మంజుష జన్మించారు .వీరు విద్యాభ్యాసం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఇంటర్ సోషల్ వెల్ఫేర్ మరియు ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లో బీఎస్సీ పూర్తి చేశారు.తెలంగాణ ఎమ్మార్పీఎస్ మహిళ స్టేట్ ప్రెసిడెంట్ గా సఖీ జాతీయ మహిళా నేషనల్ ప్రసిడెంట్ గా టిఆర్ఎస్ డి వర్కింగ్ ప్రసిడెంట్ గా గత పది సంవత్సరాలుగా మహిళలకు చిన్న పిల్లలకు వృద్ధులకు అనేక సేవా కార్యక్రమాలు చేశారు .ఈమధ్య జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే పోటీలో పాల్గొన్నారు .వీరి సేవలను గుర్తించి రక్షా సేవ సంస్థ వారు నిర్మల మంజుష గారికి కీ నంది అవార్డు అందజేసి సత్కరించారు ఈ సందర్భంగా ఈమెను సంస్థ సభ్యులు మహిళలు అందరు ఆమెను అభినందించారు.

# ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఏకాంత్ గౌడ్




**కూకట్ పల్లి నవంబర్ 17 వెలుతురు:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదిన సందర్భంగా వారి నివాసంలో శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సోమవారం వారి మిత్ర బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి నవీన్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచమళ్ళ క్రిష్ణ గౌడ్, విక్రమ్ గౌడ్, మహేష్ గౌడ్, బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గిన రేట్లపైనే మందులు అమ్మకాలు జరపాలి.

- డైరెక్టర్ జనరల్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్



**రంగారెడ్డి జిల్లా వెలుతురు నవంబర్ 17:** షానవాజ్ ఖాసీం డైరెక్టర్ జనరల్ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ జి.ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, రాజు లక్ష్మాల , స్రవంతి రెడ్డి లు సరూర్ నగర్, బాలాపూర్, హయత్ నగర్, మహేశ్వరం మండలాల్లో తనిఖీలు చేపట్టి 15 షాపుల్లో జీఎస్టీ తగ్గిన రేట్లపై అమ్మకాలపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించిన షాపులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. జీఎస్టీ తగ్గినరేట్లపై అమ్మకాలు జరపాలని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# కూకట్ పల్లి టిపివో మధు ఓవరాక్షన్...



**కూకట్ పల్లి వెలుతురు నవంబర్ 17:** కూకట్ పల్లి మున్సిపాలిటీకి ఇటీవల వచ్చిన కూకట్ పల్లి ఇంచార్జ్ టౌన్ ప్లానింగ్ అధికారి (టిపివో) మధు పనుల్లో కంటే మాటల్లో ఓవరాక్షన్ కనిపిస్తుంది. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ 1వ ఫేజ్ లో కొందరు అక్రమార్కులు ఫ్యూచర్ స్కీం భూములను కబ్జా చేసి నిర్మాణం చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఇటీవల వార్తాపత్రికల్లో కథనాలు ప్రచురింపబడ్డాయి. ఇదే విషయంపై టిపివో అధికారి మధు కు ఫోన్లో వివరణ కోసం ఫోన్ చేసిన యెడల ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో కార్యాలయానికి వెళ్లి ఎప్పుడు చర్యలు తీసుకుంటారని వివరణ కోరగా బదులుగా ఆయన విలేకరులతో మీరు ఫోన్లు చేయొద్దు మీ ఫోన్లు లిఫ్ట్ చేయడమే నేను పనిగా పెట్టుకున్నానా..? నాకు వేరే పనులు ఏం లేవా?.. అంటూ సినిమా డైలాగులు మాట్లాడారు. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై రోజువారీగా వార్తా కథనాలు వస్తూనే ఉన్నాయి. అయినా సర్కిల్ లో టిపివో గా బాధ్యతలు చేపట్టిన ఈయన ఇప్పటివరకు అక్రమ నిర్మాణానికి సంబంధించి ఏ చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. మూడు నెలలుగా ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా ఫ్యూచర్ స్కీం భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన విషయం అధికారులకు తెలిసి కూడా ఇప్పటివరకు నోటీసుల పేరిట కాలయాపన చేస్తూ అదే విషయాన్ని మూడు నెలలుగా చెప్పటం హాస్యాన్ని తలపిస్తుంది.


*సర్కిల్లో కోకొల్లలుగా అక్రమ నిర్మాణాలు...*
*చర్యల శూన్యం.. ఓన్లీ కలెక్షన్స్..?*

- కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో కోకొల్లలుగా అక్రమ నిర్మాణాలు...
- వివరణ కోరిన మీడియాతో టిపివో సినిమా డైలాగ్స్..
- వివరణకు ఫోన్లు చేయొద్దు...

**మీ ఫోన్లు లిఫ్ట్ చేయడమే నేను పనిగా పెట్టుకున్నానా..?**
**నాకు వేరే పనులు ఏం లేవా?.. అంటూ డైలాగ్స్...**

- అక్రమ నిర్మాణాలపై టిపివో నిస్సహాయ వైఖరి...
- మొక్కుబడిగా సర్కిల్ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న టిపివో...

కూకట్ పల్లి 24 సర్కిల్ లో అధికారులు నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపం వల్ల నిబంధనలకు విరుద్ధంగా కోకొల్లలుగా అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్,




హైదర్ నగర్ డివిజన్ లలో అక్రమ నిర్మాణాలు బహిరంగంగా జరుగుతున్నా వార్తా పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ ఆయన ఏ ఒక్క దానిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం పై

నిబంధనలో ఉన్న లొసుగులను ఆసరాగా తీసుకొని నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేస్తున్న వారి నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులకు మించి నిర్మిస్తే వారు అడిగినంత ఇయాల్సిందే లేదంటే నోటీసులు ఇచ్చి, లేదా నిర్మాణ సామాగ్రి తీసుకెళ్లి భయభ్రాంతులకు గురిచేసి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని నిర్మాణదారులు బెంబలెత్తిపోతున్నారు. కూకట్ పల్లి టౌన్ ప్లానింగ్ లో జరుగుతున్న అవినీతిపై జోనల్ కమిషనర్ దృష్టి సారించి వారి ఆటలు కట్టించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

# రాక్ అండ్ రోల్ క్లాత్ షోరూంను ప్రారంభించిన మధుయాష్కీ గౌడ్





**వనస్థలిపురం వెలుతురు నవంబర్ 17:** వనస్థలిపురం కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాక్ అండ్ రోల్ క్లాత్ షోరూమ్ ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, సరికొత్త డిజైన్లతో వస్త్రాలను అందించినప్పుడు వారి నుంచి మంచి ఆదరణ పొందగలరని నిర్వాహకులు కిరణ్ గౌడ్ కి సూచించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ యాదవ్, హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు, బుడ్డా సత్యనారాయణ, మహిళా కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయ డైరెక్టర్ కంచర్ల కవిత, నాయకులు బొగ్గారపు వరుణ్, అనసూయ, అంతటి శ్రీనివాస్ గౌడ్, సాయి కిరణ్ గౌడ్, రేణు గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దండెం రాంరెడ్డి

- బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలి



బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దండెం రాంరెడ్డి

**మంచాల వెలుతురు నవంబర్ 17:** మంచాల మండలం ఆరుట్ల గ్రామంపరిధిలోని బుగ్గ రామలింగేశ్వరస్వా మి దేవాలయంలో జరుగుతున్న జాతర ఉత్సవాలో పాల్గొని బుగ్గ రామ లింగేశ్వరస్వామి కి ప్రత్యేక పూజలు చేసిన బిఅర్ఎస్ పార్టీ నాయకుడు దండెం రాంరెడ్డి



అనంతరం స్థానిక యువకులు దేవాలయం కమిటీ సభ్యులు దండెం రాంరెడ్డి ని శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాలి ఆరుట్ల గ్రామం నుండి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే రోడ్డు వెడల్పు లేకపోవడంతో దేవాలయానికి వచ్చే భక్తులు వాహనదారులు ఇ బ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు ప్రభుత్వం స్పందించి బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లే రోడ్డు డబల్ రోడ్డు గా నిర్మించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ ఎయిర్పోర్టుల బంగారం బిస్కెట్ల పట్టివేత

*ఇస్త్రీ పెట్టెలో దాచి తెస్తుండగా గుర్తించిన అధికారులు*

**హైదరాబాద్,నవంబర్ 17( వెలుతురు):** విమానాశ్రయంలో ఓ ప్రయాణీకుడిని అనుమానించి తనిఖ్రీ చేయగా బంగారం బిస్కట్లు బయటపడ్డాయి. బయటకు వస్తున్న అతడిపై అనుమానం వచ్చిన ఎయిర్ పోర్ట్ సిబ్బంది.. అతడి లగేజీ చెక్ చేశారు.. ఎమి దొరకలేదు.. మళ్లీ అనుమానంతో మరో సారి గట్టిగానే తనిఖీలు చేపట్టారు.. దీంతో అసలు విషయం బయటపడింది. ఇస్త్రీ పెట్టెలో లక్షల విలువైన బంగారాన్ని చూసిన ఎయిర్ పోర్ట్ అధికారులు నోరు వెళ్లబెట్టారు. ఇస్త్రీ పెట్టెలో ఏకంగా రూ.1.55 కోట్ల విలువైన బంగారం దాచడంతో ..అక్కడున్న వాళ్లంతా అవాక్కయ్యారు. ఈ ఘటన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో జరిగింది. వైఎస్ఆర్ కడప జిల్లా పొద్దుటూర్కు చెందిన ఓ వ్యాపారి ఇటీవల షార్జాకు వెళ్లాడని అధికారులు వెల్లడించారు. అయితే అతడు షార్జా నుంచి 1200 గ్రాముల బరువున్న 11 బంగారం బిస్కెట్లను తీసుకొచ్చాడు. ఎయిర్పోర్టులో కస్టమ్స్ అధికారుల చెకింగ్స్ నుంచి తప్పించుకోగలిగాడు. అయినప్పటికి గ్రీన్ ఛానల్ నుంచి బయటకు వెళ్లిపోతున్న టైంలో తమకు అడ్డంగా దొరికిపోయాడని అధికారులు చెప్పుకొచ్చారు. దొరికిన బంగారాన్ని స్వాధీనం చేసుకుని.. నిందితుడితో పాటు.. మరో వ్యక్తిని డీఆర్ఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ బంగారం ఏపీలోని ప్రొద్దుటూరుకు చెందిన మరో వ్యక్తి కోసం తీసుకువచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి

**నిజామాబాద్,నవంబర్ 17( వెలుతురు):** సీనియర్ సిటిజన్స్ కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని సబ్ కలెక్టర్ తెలిపారు. 60 ఏళ్లకు పైబడిన వయోధికులకు ఏమైనా సమస్యలు ఉంటే కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లో సంప్రదించాలని కోరారు. ఉచిత న్యాయ సలహాలకు సైతం తోడ్పాటు అందిస్తామన్నారు. సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాన్సువాడ పురపాలక కార్యాలయంలోని కమ్యూనిటీ మీడియేషన్ కేంద్రంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ వద్దకు వచ్చిన సీనియర్ సిటిజన్స్ కేసులపై సమీక్ష నిర్వహించారు. 2025 ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు సీనియర్ సిటిజన్స్కు సంబంధించిన 11 కేసులు పరిష్కరించినట్లు చెప్పారు. సీనియర్ సిటిజన్స్ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని,

# మేలుకోటి పార్క్ లో మొక్కలను నాటిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 17:** సోమవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్లో విట్టల్ వాడి మేల్కోటి పార్క్ అభివృద్ధి పనుల్లో భాగంగా వాకింగ్ ట్రాక్, స్కేటింగ్ గ్రౌండ్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, టాయిలెట్స్, వీటి అన్నిటి తో పాటు ఆంధ్ర ప్రదేశ్ కడియం నుంచి సుమారు 300 విలువైన మొక్కల మిర్చి మ్యారిగోల్డ్, మరియు మాల్పులావ్ కోన్స్, సజీజం అనే మొక్కలను అక్కడ నుంచి తెప్పించి సోమవారం రోజున మేలుకోటి పార్క్ లో మన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారి



ఆధ్వర్యంలో మొక్కలను నాటడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో మేల్కొట్టి పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భూషణ్ రావు, హెచ్ఎండిఏ కాంట్రాక్టర్ నర్సింగ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రియ రాజ్, కళ, రవి, సాయి, జగదీష్, అభిషేక్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# జహీరాబాద్‌లో ఘనంగా సీపీఐ 100 ఏళ్ల వేడుకలు

**- భరత్ నగర్‌లో 25 కిలోల కేక్‌తో సంబరాలు...**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 17:**



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మహా బస్సు యాత్ర ఆదివారం సాయంత్రం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఘన స్వాగతం పొందింది. ఈ సందర్భంగా పట్టణంలోని పటేల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నుండి భారత్ నగర్ వరకు సీపీఐ నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, పార్టీ కార్యకర్తలు ఎర్రజెండాలతో జాతీయ రహదారిపై శక్తి ప్రదర్శన చేశారు. సంగారెడ్డి జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రాంతీయ ప్రజలు విశేషంగా హాజరయ్యారు. భరత్ నగర్ 25 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా అక్కడి ప్రజలతో కలిసి సుమారు 25 కిలోల భారీ కేక్ కట్ చేసి నేతలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎమ్మెల్యే కొనేటి మాణిక్యరావు, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఏ. చంద్రశేఖర రావు హాజరై పాల్గొన్నారు. సీపీఐ నేత మంజూరు అహ్మద్ స్వాగతంతో ప్రారంభమైన ఈ వేడుకల్లో పార్టీ నాయకులు డప్పు సప్పులతో ఉత్సాహాన్ని రేకెత్తించారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ సీపీఐ 100 సంవత్సరాల చరిత్రలో ప్రజల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసింది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన నాయకుల త్యాగాల ఫలితమే ఈ రోజు పార్టీ శతాబ్ది వేడుకలని పేర్కొన్నారు. దేశంలో బీజేపీ పాలన కుల – మత రాజకీయాలను పెంచుతోందని ఆమె విమర్శించారు. పేదల హక్కుల కోసం ఎప్పుడూ ముందుండే పార్టీ సీపీఐ యేనని అన్నారు. జహీరాబాద్‌లో గతంలో నిమ్స్ పేరుతో టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములను లాక్కున్నప్పుడు ప్రజలతో కలిసి పోరాడిందీ పార్టీయే అని గుర్తుచేశారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని పశ్య పద్మ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ, జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ యువత నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భరత్ నగర్ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# దత్తగిరి కాలనీలో శ్వేతా బ్యూటీ హబ్ ప్రారంభోత్సవం

**- రిబ్బన్ కట్ చేసిన మగ్దుంపూర్ అశోక్...**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 17:**

మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళల్లో కూడా మార్పు వస్తుందని, రోజురోజుకు మేకప్, డిజైనింగ్ రంగంలో మహిళలు మక్కువ చూపుతూ ముందుకు సాగుతున్నారని సామాజిక సేవకులు, మగ్దుంపూర్ అశోక్ అన్నారు. శనివారం నాడు పట్టణంలోని దత్తగిరి కాలనిలో నూతనంగా వెలసిన బ్యూటీ పర్లర్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మగ్దుంపూర్ అశోక్ హాజరై రిబ్బన్ కత్తిరించి శ్వేతా బ్యూటీ హబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యూటీ హబ్ యాజమాన్యం అశోక్ కన్స్ట్రక్షన్ ఎండి అశోక్ ను పూలమాల, శాలువకప్పి బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ శ్వేతా బ్యూటీ పార్లర్ మహిళలకు బ్యూటీ టిప్స్ విషయంలో మంచి సేవలు అందించి పేరు ప్రత్యేకతలు సాధించుకోవాలని అన్నారు.

# కైలాసగిరి శివాలయంలో ఘనంగా సహస్ర లింగార్చన



**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 17:**

కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కైలాసగిరి శివాలయం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ దంపతులు భక్తి పరవశంతో సహస్ర లింగార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు తరలి వస్తుండగా, శివాలయంలో ప్రత్యేక పూజలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లింగార్చనలు నిర్వహించారు. తట్టు నారాయణ దంపతుల ఆధ్వర్యంలో సమర్పించిన సహస్ర లింగార్చనలో వేదమంత్రములు మార్మోగగా, శివాలయం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. పూజా కార్యక్రమాల అనంతరం శివాలయానికి విచ్చేసిన భక్తులందరికీ తట్టు నారాయణ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లాడి వీరేశం, అల్లాడి నర్సింహులు, గణేష్ స్వామి, నందు స్వామి, మల్లు శివ, నాగేష్, నరేష్, మల్లేష్, నర్సింహా రెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ...కార్తీక మాసం శివభక్తులకు ప్రత్యేకమైనదని, ఈ నెలలో నిర్వహించే పూజలు ఆధ్యాత్మిక శాంతిని, శ్రేయస్సును ప్రసాదిస్తాయని తెలిపారు. భక్తుల సేవ చేయడం పుణ్యకార్యమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం మరింత శోభాయమానంగా నిర్వహిస్తామని తెలిపారు.

# నవంబర్ 28న సూర్యాపేటలో గీతన్నల రణభేరి పోస్టర్ ఆవిష్కరణ

**- వేలాదిమంది గీత కార్మికులు తరలిరావాలని కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ పిలుపు.**

**ఖమ్మం వెలుతురు నవంబర్ 17:**



కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో భారీ ప్రదర్శన,బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ పిలుపునిచ్చారు. సోమవారం రోజున ఖమ్మంలో మంచికంటి భవన్లో జిల్లా కార్యదర్శి కొండం కరుణాకర్,జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు సత్య నారాయణ తదితరులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం. ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించాం. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నాము. మరెన్నో సాధించుకోవాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు బోడపట్ల నాగేశ్వర్ రావు,అల్లాడి వెంకటేశ్వర్లు,కారంగుల నాగేశ్వర్ రావు, జక్క కృష్ణ రావు, బొమ్మగాని సతీష్, బార్యపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత తీవ్రం

**- అధికారుల నిర్లక్ష్యంపై జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. రాములు నేత ఆగ్రహం...**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 17:**







సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర స్థాయిలో మందులు, సూదులు, ప్రాథమిక వైద్య సామగ్రి కొరత నెలకొనడంతో పేద రోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. రాములు నేత ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి సేవలు క్షీణిస్తుండగానే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఈ ప్రముఖ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ 500 నుండి 1000 మంది వరకు రోగులు చికిత్స కోసం వస్తున్నప్పటికీ, అవసరమైన మందులు మరియు ఇంజెక్షన్లు అందుబాటులో లేకపోవడం వల్ల చికిత్సలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని రాములు నేత తెలిపారు. రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుండడంతో సమయం – ధనం రెండూ కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఆసుపత్రిలో మందులు ఉంటే సూదులు లేవు సూదులు ఉంటే ఇంజెక్షన్లు లేవు అనే పరిస్థితి నెలకొనడం ఆరోగ్య వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని పి. రాములు నేత విమర్శించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వికలాంగులు దీనివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్లు రాసిన చీటీలను తీసుకుని ఫార్మసీకి వెళ్లిన రోగులకు "సప్లై లేదు పై నుంచి రావడం లేదు" అని నేరుగా చెప్పే పరిస్థితి ఉందని రాములు నేత ఆరోపించారు. వృద్ధులు ఒక సూది కోసం ప్రైవేట్ మెడికల్ షాపుల్లో తిరుగుతూ అవస్థలు పడుతున్నారని, ఇది ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజ నమ్మకాన్ని దెబ్బతీస్తుందన్నారు. ఆసుపత్రి ప్రధానాధికారులు ఈ పరిస్థితిపై ఏ విధమైన చర్యలు తీసుకోకపో వడం నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లేనని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో మంచి గుర్తింపు పొందిన జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఇంత దారుణ స్థితికి చేరడం అత్యంత బాధాకరమని వ్యాఖ్యానిం చారు. జిల్లా మంత్రి వెంటనే జోక్యం చేసుకుని ఆసుపత్రి పరిస్థితులను సమీక్షించి, మందులు –సూదులు – ఇంజెక్షన్లు సమృద్ధిగా అందుబాటులోకి తీసుకురావాలని రాములు నేత డిమాండ్ చేశారు. ప్రస్తుతం చర్మవ్యాధులు, జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ వ్యాధులకు కూడా మందులు అందక ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. జహీరాబాద్ ప్రజల తరఫున మాట్లాడుతూ రాములు నేత, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ఈ లోపాలను వెంటనే సరిదిద్దాలని పత్రికా వేదికగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిజ్జ భాస్కర్, ఉస్మానియా యూనివర్సిటీ సభ్యులు మాదినం శివప్రసాద్, అరవింద్, ప్యార్ల దశరథ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# జట్గొండ మహాదేవి 8వ వర్ధంతి సందర్బంగా నివాళుల

**గ్రామాల చౌరస్తాల్లో 8 సిమెంట్ చేర్ల ఏర్పాటు....**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 17:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం మల్గి గ్రామంలోని 6వ వార్డ్ మాజీ వార్డు సభ్యులు జట్గొండ మహాదేవి 8వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. మహాదేవి స్మృతిని స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు నిశ్శబ్దంగా మౌనంగా నిలిచి శ్రద్ధాంజలి ఘటించారు. వర్ధంతి కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా మొత్తం 8 సిమెంట్ చేర్లు ఏర్పాటు చేయడం జరిగింది.



గంగ్వార్ చౌరస్తా, హద్నూర్ ఎక్స్ రోడ్, ముంగి చౌరస్తా, మిర్జాపూర్ (ఎన్) ఎక్స్ రోడ్, న్యాల్కల్ మడివల్ చౌరస్తా, చినిగేపల్లి, ఇబ్రహీంపూర్ చౌరస్తా, చాల్కి చౌరస్తా, మల్గి చౌరస్తాల్లో ఈ చేర్లు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజల సందడి ప్రాంతాల్లో చేర్లను ఏర్పాటు చేయడం మంచి సేవా కార్యక్రమంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బడక రాజు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక జన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జట్గొండ మహాదేవి ప్రజాసేవ పట్ల చూపిన అంకితభావాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు మాట్లాడారు. ఆమె ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కారానికి కృషి చేసిన నాయకురాలని గ్రామస్థులు పేర్కొన్నారు.

# గొప్ప వ్యక్తిత్వం కలిగిన కవి అందెశ్రీ

**- తెలంగాణ ఆత్మగౌరవ పతాక అందెశ్రీ.**

**- లోక కవి అందెశ్రీకి 108 మంది కవులతో కవిత్వ నివాళి .**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 17:**



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ,తెలుగు భాషా చైతన్య సమితి, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ విభాగం, కుసుమ ధర్మన్న కళా పీఠం, పాలడుగు నాగయ్య కళాపీఠం, సమితి లక్ష్యసాధన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో లోక కవి అందెశ్రీ కి ఘనంగా సంస్మరణ సభ మరియు కవి కవి సమ్మేళనంతో అక్షరానివాళి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ "నిక్కమునకు నిలువెత్తు ప్రతీక అందెశ్రీ "అని కొనియాడారు. ముందుగా ముద్రించుకున్న పూలతోట మరియు అందేల సవ్వడి అనే పుస్తకాలకు ఆయన రచయితగా లేకుండానే ముద్రించుకోవడం జరిగింది దాన్ని బట్టి చూస్తే సమాజంలో పేరుపొందాలని ఆకాంక్ష లేని వ్యక్తిగా మన కనబడతారు. అందెశ్రీ వ్యక్తిత్వ శుద్ధి వల్లనే అతని కవిత్వానికి అంత ప్రతిష్టత ప్రఖ్యాతి వచ్చిందని అన్నారు. ప్రముఖ ప్రజా కవి ప్రజావాగ్గేయకారుడు జయరాజు అందెశ్రీ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు రాసినటువంటి పాటలను కమ్మని గొంతుతో ఆలపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కవులకు ఎనలేని గౌరవాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలా చారి గారు మాట్లాడుతూ" కవి కృషివలుడు గొప్ప కవి గోదావరి నీళ్ల కవి" అని అందెశ్రీ తో ఉన్న అనుబంధాన్ని గద్గదస్వరంతో గుర్తు చేసుకున్నారు. గంట మనోహర్ రెడ్డి మాట్లాడుతూ "శంకర మహారాజు బిరుదురాజు రామరాజు గార్ల చేత శిలగా ఉన్న అందె ఎల్లయ్య అందెశ్రీ అనే శిల్పంగా మారాడని అన్నాడు. సభ అధ్యక్షుడు రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి అమూల్యమైనటువంటి గీతాలను అందించినటువంటి అందెశ్రీ ని తెలంగాణ సమాజం ఎప్పటికి మరవదని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని బడే సాబ్ కేశిరాజు రాంప్రసాద్, ప్రజ్ఞా రాజు, కే విశ్వనాథ్ రాజు గార్ల ఆధ్వర్యంలో కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు రాధాకుసుమ 108 మంది కవుల చేత కవితా గానం చేయించి అందెశ్రీ కి అక్షర నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు రామకృష్ణ చంద్రమౌళి, ప్రజ్ఞా రాజు, గజవెల్లి సత్యనారాయణ గంటా మనోహర్ రెడ్డి, శ్రీమతి పాలడుగు సరోజినీ దేవి, డా. రాధా కుసుమ, డా.ఎడ్ల కల్లేశ్, ల లకుమల్ల జగన్,,ఈ. చంద్రహాస్ తెలంగాణ నలుమూలల నుంచి కవులు కళాకారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ



**మునుగోడు వెలుతురు నవంబర్ 17:**
తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం జిల్లా కన్వీనర్ రాద్దారపు బిక్షపతి, కో కన్వీనర్ గంగాధర్ వెంకటేశ్వర్లు మరియు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ సిల్వర్ సత్తయ్య గారు, జిల్లా యూత్ కన్వీనర్ ఏర్కొండ హరి, ఆరూరి బాలస్వామి ఆధ్వర్యంలో, మునుగోడు మండల కమిటీ వెయ్యడం జరిగింది. మునుగోడు కమిటీ కన్వీనర్ గా కంభంపాటి భూపాల్, కో కన్వీనర్లుగా ఏరుకొండ అంజయ్య కంభంపాటి సైదులు కొరుపోలు అశోక్ బొడ్డుపల్లి మహేష్ మరియు మునుగోడు యూత్ కన్వీనర్ గా ఏరుకొండ రవితేజ గా కమిటీ వేయడం జరిగింది. అలాగే చీకటి వాడి గ్రామ శాఖ కమిటీ వేయడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షునిగా ఏరుకొండ స్వామి ఉపాధ్యక్షులుగా ఎరుకొండ రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా ఏరుకొండ రాజు కోశాధికారిగా ఏర్కొండ వెంకన్నను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏరుకొండ నాగరాజు, వెంకన్న శేఖరు శ్రీనివాస్ గణేష్ స్వామి ఇస్తారి యాదయ్య రాకేష్ భాస్కర్ విజయ్ హరిబాబు చంద్రమోహన్ శ్రీరాములు కోటేష్ నగేష్ తదితరులు పాల్గొన్నారు

# టీసీఏ అధ్యక్షుడిగా బి.బి. పటిల్ ఎన్నిక

**- అభినందనలు తెలిపిన జహీరాబాద్-2 టౌన్ అధ్యక్షుడు రమేశ్ రెడ్డి బసంతాపూర్...**




**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 17:**
తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (TCA) 2025-28 పదవికాలానికి జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బి.బి. పటిల్ అధ్యక్షుడిగా ఎన్నికైన నేపథ్యంలో జహీరాబాద్-2 టౌన్ అధ్యక్షులు రమేశ్ రెడ్డి బసంతాపూర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్రీడల అభివృద్ధి, యువతలో ప్రతిభను వెలికి తీయడంలో బి.బి. పటిల్ కి ఉన్న ప్రత్యేక దృష్టి, నాయకత్వ లక్షణాలు ఈ బాధ్యతకు ఆయనను మరింత సరైన వ్యక్తిగా నిలిపాయని రమేశ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్‌కు బలమైన పునాది వేయడంలో, జిల్లా స్థాయి క్రీడాకారులకు అవకాశాలు కల్పించడంలో ఆయన నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. కొత్తగా ఎన్నికైన టీసీఏ గవర్నింగ్ బాడీతో కలిసి వారు రాష్ట్ర క్రికెట్ పరిపాలనలో మరింత పారదర్శకత, సమానావకాశాలు, ప్రతిభావికాసానికి దారితీసే విధానాలను అమలు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రతిభావంతులైన క్రికెటర్లను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడంలో ఈ కొత్త బృందం మైలురాయి సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బి.బి. పటిల్ పదవికాలం విజయవంతంగా సాగాలని కోరుతూ, తెలంగాణ క్రికెట్ అభివృద్ధికి ఆయన నాయకత్వం మరింత దిశా నిర్దేశం చేస్తుందన్న నమ్మకాన్ని రమేశ్ రెడ్డి బసంతాపూర్ ఆశభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణవ్యాప్తంగా చలితీవ్రత

**- చలిగాలులకు తోడు పొగమంచు**

**హైదరాబాద్,నవంబర్ 17( వెలుతురు):**
తెలంగాణవ్యాప్తంగా చలితీవ్రత పెరిగింది. ఎముకలు కొరికే చలికి జనం తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఉదయం వేళల్లో భారీగా పొగమంచు కురుస్తున్నది. దానికి తోడు చలిగాలులు వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల రెండురోజులు తెలంగాణలో అక్కడక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఐదు డిగ్రీల వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ చలిగాలులు వీస్తాయని హెచ్చరించింది. మంగళవారం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో శీతలగాలులు వీచే ఛాన్స్ ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని చెప్పించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీ సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. రాగల రెండు రోజులు చలి తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణశాఖ హెచ్చరించింది. అదే సమయంలో హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సోమవారం ఉదయం ఈ సీజన్‌లోనే ఉష్ణోగ్రతలు కనిష్టానికి పడిపోయాయని వాతావరణశాఖ తెలిపింది. హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలో 8.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని పేర్కొంది. రాజేంద్రనగర్‌లో 10, కంటోన్మెంట్‌లో 11.2, మారేడ్‌పల్లిలో 11.5, కుత్బుల్లాపూర్‌లో 12, గచ్చిబౌలిలో 12 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయని.. సోమవారం రాత్రి సైతం చలి కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం ఉదయం సైతం ఇలాంటి పరిస్థితులే ఏర్పడే అవకాశాలున్నాయని హెచ్చరించింది.

# నందారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ







**అమీన్పూర్ వెలుతురు నవంబర్ 17:**
అమీన్పూర్ పట్టణ పరిధిలో బీరంగూడ మల్లికార్జున హిల్స్‌లో నందారం నరసింహ గౌడ్, రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో 14వ మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య విజయవంతంగా నిర్వహించారు. కన్నె స్వామి నందారం భరత్ గౌడ్, సందీప్ గౌడ్ సాన్నిధ్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, అయ్యప్ప భక్తులు వేల సంఖ్యలో పాల్గొని దేవాలయ ప్రాంగణాన్ని నిండా పూరించారు.కార్యక్రమంలో భాగంగా సంగీత విభావరి గంగాపుత్ర నర్సింగ్ రావు వారి బృందం ఆలపించిన భక్తిరస గానాలు భక్తులను మైమరిపించాయి. అనంతరం నిర్వహించిన మహా పడిపూజలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమానికి పలు పార్టీల రాజకీయ నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు, అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యా విజ్ఞానిక సదస్సును విజయవంతం చెయ్యండి

**- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు**








**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 17 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణ ఖేడ్ లో 18-20 వరకు జరగనున్న ( విద్యా వైజ్ఞానిక ) సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు కోరారు. ఈ తక్షిల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేపు మధ్యాహ్నం రెండు గంటలకు రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు,జిల్లా కలెక్టర్, తదితరులు పాల్గొని సైన్స్ పేయర్ ను ప్రారంభిస్తారని తెలిపారు.. నారాయణ ఖేడ్ లో ఏర్పాటుచేసిన ఈ సైన్స్ పేయర్ లో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల వందలాదిమంది విద్యార్థులు, మార్గదర్శకులైన ఉపాధ్యాయులు పాల్గొంటారని అన్నారు.. 18వ తేదీ నాడు సాయంత్రం5 గంటలకు నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు . 19 తేదీ నాడు వివిధ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులు ప్రదర్శనలు తిలకిస్తారన్నారు. 20వ తేదీ నాడు కూడా ప్రదర్శన తిలకిస్తారని అన్నారు. ఈ విజ్ఞాన సదస్సులో ఏడు విభాగాలలో దాదాపు 700 విజ్ఞాన ప్రదర్శనలు ఉంటాయన్నారు. మన జిల్లా నుండి ఈ సదస్సుకు ఎంపికైన రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కూడా కనబరిచారన్నారు . ఈసారి కూడా అంతే అద్భుతంగా విద్యార్థులు ఉపాధ్యాయులు వారి వారి ప్రదర్శనలు తీసుకొస్తారని వాటిని ప్రత్యేకంగా మూడు రోజులపాటు అందరికీ తిలకించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సును అందరు విద్యార్థులు.. ప్రతిరోజు సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.దఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, డి సి ఈ బి సెక్రటరీ లింబాద్రి , ఎంఈఓ లు విశ్వనాథ్ మన్మధ కిశోర్ నాగారం శ్రీనివాస్ రాములు , రాజశేఖర్ , పిజిహెచ్ఎంలు నర్సింలు పండరి, గోపాల్ యాదవ్ రెడ్డి సైన్స్ ఫెయిర్ మీడియా ఇంచార్జ్ భాస్కర్, చంద్రశేఖర్ఆచార్య రమేష్ నాగనాథ్ ,నిర్వహణలో వివిధ విభాగాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 17 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని కల్పన హనుమాన్ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరము కూడా సాయంత్రం అంతర్గామ గజేంద్ర భారతి ఆశ్రమ పీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ఆధ్వర్యంలో సప్తహ కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రారంభించడం జరిగింది,. వారం రోజులపాటు ఆలయంలో అఖండ భజన కార్యక్రమం ఉంటుంది. ప్రతిరోజు ఒక్కో మహారాజు ఆధ్వర్యంలో కూడా ఉంటుంది. ఇందులో భాగంగా కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 18న సాయంత్రం 6 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, మలమంచి మోహన్ జోషి ఆధ్వర్యంలో ఉంటుంది. కళ్యాణం అనంతరం దీపోత్సవ కార్యక్రమం కూడా ఉంటుంది. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ హనుమంతుడితోపాటు విఠలేశ్వరుడు శివపార్వతుల కృపా కటాక్షాలు పొందాలని కోరుచున్నాము.

**శివ కేశవులని దర్శించుకోండి**

**బ్రహ్మశ్రీ మలమంచి మోహన్ జోషి.**



శ్రీ కల్పనాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న శివపార్వతుల కళ్యాణంలో, కార్తీకదీపం లో మహిళల అధిక సంఖ్యలో పాల్గొని శివకేశవులు దర్శించుకుని జన్మ ధన్యం చేసుకోగలరు. పరమ పవిత్రమైన కార్తీక మాసంలో దీపారాధన చేయడం వల్ల కుటుంబ బంధాలు బలపడి అందరూ ఆయురారోగ్యాలతో ఉంటారు. దైవచింతన ద్వారా మాత్రమే మానవ జన్మకు సార్ధకత లభిస్తుంది.

# జగద్గిరిగుట్టలో ధన్వంతరి జయంతి వేడుకలు

**- తెలంగాణ కమ్యూనిటీ ప్యారా మేడిక్ వైద్యుల ఐక్యవేదిక అధ్యక్షుడు ఉక్కుల అశోక్**

**- ఆర్ఎంపీలను ప్రజలు గుర్తించారు ప్రభుత్వం విస్మరిస్తుంది**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 17:**
జగద్గిరిగుట్ట ధన్వంతరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధన్వంతరి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్ఎంపి లపై కేసులు - దాడులు కాదు? గ్రామీణ ఆరోగ్య వ్యవస్థను గుర్తించండి.కరోనాకాలం నుంచి ఇప్పటివరకు గ్రామీణ ప్రజల బాటలో నడుస్తున్న ఆర్.ఎం.పి లు - పి.ఎం.పీ లు.వందల కుటుంబాలను రోడ్డుమీదకు ఈడ్చుతున్న అధికారుల దాడులు ఇకనైనా ఆపాలన్నారు. తెలంగాణ ఆరోగ్య వ్యవస్థ ప్రస్తుతం ఒక విచిత్రమైన పరిస్థితిలో ఉందని,ఒక వైపు ౹ ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్య వైద్యం, మందుల కొరత, సిబ్బంది కొరతతో కొట్టుమిట్టాడుతుండ గా మరో వైపు ౹ గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా ప్రజలకు దగ్గరగా ఉండి ప్రాథమిక చికిత్స అందిస్తున్న ఆర్ఎంపి%-%పిఎంపీలపై అకస్మాత్తుగా కేసులు, దాడులు జరుగుతుండటం ప్రజల్లో ఆగ్రహం కలిగిస్తోందనీ. ఏదో ఒక సంఘటనను చూపించి మొత్తం వ్యవస్థను నిందించడం న్యాయమా అని తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ మండిపడ్డారు. కరోనాకాలంలో ప్రభుత్వ యంత్రాంగం మూగబోయినప్పుడు గ్రామీణ వైద్యులే ప్రజలతో ఉన్నారనీ 2020 - 2022 కరోనా మహామ్మారి కాలాన్ని మర్చిపోవడం ప్రజలకు అసాధ్యమని ఆ రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిండిపోయాయి డాక్టర్లు చాలావరకు అందుబాటులో ఉండలేదు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫీజులు ఆకాశమంత ఎత్తుకెళ్లాయి పల్లెల్లోకి ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది చేరే అవకాశం చాలా తక్కువ ఆ సమయంలో ఆర్ఎంపీలు,పీఎంపీలు లే పల్లెలలో ప్రజల బాటలో నడిచారుకరోనా కాలంలో ఆర్ఎంపి - పిఎంపీలు చేసిన సేవలుగ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి జ్వరం ఉన్న వారిని





గుర్తించి ఔషధాలు అందించారని,ఆక్సిజన్ లెవల్స్ వెంటిలేషన్ అవసరమైన వారిని సమయానికి పంపించారు.రాత్రి, పగలు ఏ సమయమైనా అందుబాటులో నిలిచామనినిలిచామని అన్నారు.ప్రజలు భయంతో వణికిన సమయంలో మానసిక ధైర్యం ఇచ్చారు.గర్భిణులు, వృద్ధులకు అవసరమైన సపోర్ట్ అందించారు.అది వైద్యం మాత్రమే కాదుఅది సేవ అది మనిషితనం అది బాధ్యత.ఇప్పుడు ఆ సేవలను మర్చిపోయి ౹ కేసులు పెట్టడం న్యాయమా? ఇటీవలి జరిగిన కొన్ని సంఘటనలను కారణంగా చూపిస్తూ ఒకేసారి ఆర్ఎంపి - పిఎంపీలపై దాడులు, కేసులు, దౌర్జన్య చర్యలు కొనసాగించడంపై గ్రామీణ ప్రజలే అసహనం వ్యక్తం చేస్తున్నారు."డాక్టర్ అందుబాటులో లేకపోతే మా పిల్లలకు ప్రాథమిక చికిత్స ఎవరిని అడగాలి?గ్రామంలో ఒక రాత్రి అత్యవసరం వస్తే ఎవరిని పిలవాలి వైద్యం అందించే వారు లేని సమయంలో ఇళ్లకే వచ్చి సేవ చేసిన వారిని ఇప్పుడు నేరస్తులుగా ఎందుకు చూపిస్తున్నారు? అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ఆర్ఎంపీలు, పీఎంపీలు వెన్నెముక గా ఉన్నారని అన్నారు.ఒక పల్లెలో 300 - 400 కుటుంబాలు ఉంటే అక్కడ ప్రభుత్వ వైద్యుడు నెలలో 3 - 4సార్లు మాత్రమే కనిపించే పరిస్థితి.కానీ ఆర్ఎంపీలు, పీఎంపీలు,ఎప్పుడైనా అందుబాటులో ఫోన్ చేస్తే వెంటనే వచ్చే వారు ప్రాథమిక చికిత్సలో అనుభవం ఉన్న వారు ప్రజల ఆరోగ్య పరిస్థితులను బాగా తెలిసిన వారు ఈ స్థాయిలో గ్రామానికి దగ్గరగా ఉన్న వైద్య సేవ ఎవరు అందిస్తున్నారనీ ప్రశ్నించారు.గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ 60% భారం ఆర్ఎంపి - పిఎంపీలే మోస్తున్నారనీ వారిపై దాడులు వందల కుటుంబాలను రోడ్డుపైకి ఈడుస్తున్నాయనీ ,వారి పిల్లల చదువులు, లోన్లు, జీవనాధారం పూర్తిగా ప్రమాదంలో పడుతుందనీ ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించి ౹ వారిని ఆరోగ్య వ్యవస్థలో భాగం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి నవీన్ కుమార్, ధన్వంతరి సంఘం అధ్యక్షుడు వంగూరి విష్ణు, గోవర్ధన్, నాగభూషణం, ధన్వంతరి సంఘం నాయకులు , సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి ఎద్దడికి ముగింపు బోర్‌వెల్‌కు మంజూరు, నీరు లభ్యంతో ఆనందోత్సాహంలో ద్వారకమై కాలనీ వాసులు



**వెలుతురు 17 నవంబర్ హైదరాబాద్ :**
మల్కాజ్గిరి లోనీ ద్వారకమై కాలనీలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న తాగునీటి ఎద్దడి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. కార్పొరేటర్ సునీత చొరవతో ఎంపీ కోటాలో ?4 లక్షలకు పైగా నిధులు విడుదల కావడంతో అధికారులు వెంటనే చర్యలు చేపట్టి బోర్‌వెల్ వేయడం జరిగింది. బోర్ వెల్ సక్సెస్ కావడంతో ఎగసిపడుతున్న నీటిని చూసి నీరు అందుబాటులోకి కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ద్వారకమై కాలనీ అభివృద్ధి కోసం కృషి చేసిన: మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్,కాలనీ ప్రెసిడెంట్, కుమారస్వామి,జనరల్ సెక్రటరీ సంపత్ ఇతర కాలనీ సభ్యుల సహకారాన్ని కాలనీవాసులు ప్రశంసిస్తున్నారు. ప్రతి ఇంటికీ పైపులైన్ ద్వారా తాగునీరు అందేలా త్వరలోనే పనులు పూర్తిచేస్తామని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ భరోసా ఇచ్చారు.

## ఇంటర్నేషనల్ పారా స్విమ్మర్ అజీమ్ ను అభినందించిన మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 17:**
ఇంటర్నేషనల్ పారా స్విమ్మర్ మొహమ్మద్ అజీమ్ ను ఘనంగా సన్మానించారు తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. నగరం లోని గచ్చిబౌలి లో జరుగుతున్న 25 వ పారా నేషనల్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ లో కేరళ రాష్ట్రానికి చెందిన అజీమ్ 3 స్వర్ణ పథకాలు సాధించాడు. ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయం లో మర్యాద పూర్వకంగా మంత్రి వాకిటి శ్రీహరి ని కలిశారు.గోల్డ్ మెడల్స్ సాధించినందుకు అజీమ్ ను ఆప్యాయంగా హత్తుకొని మరీ అభినందించారు. పుట్టుకతోనే అంగవైకల్యం తో రెండు చేతులు లేకున్నా, ఒక కాలు చిన్నదిగా ఉన్నా కూడా స్విమ్మింగ్ లో ప్రతిభ కనబరచి మూడు గోల్డ్ మెడల్స్ సాధించడం అంత ఆశామాషీ విషయం కాదన్నారు. ఇప్పుడున్న యువత కు స్ఫూర్తి గా మొహమ్మద్ అజీమ్ నిలిచాడన్నారు మంత్రి వాకిటి శ్రీహరి. 2028 లో జరిగే పారా ఒలింపిక్స్ కు అర్హత సాధించినందుకు అజీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు. పారా ఒలింపిక్స్ లో కూడా మరిన్ని గోల్డ్ మెడల్స్ సాధించాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పారా స్విమ్మర్ మొహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ తన ప్రతిభ ను గుర్తించి మంత్రి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్విమ్మర్ క్వీన్ విక్టోరియా సహకారం తో, కోచ్ ల పర్యవేక్షణ తో నేను ఈ విజయం సాధించగలిగానని అజీమ్ తెలిపారు. 50 మీటర్, 100 మీటర్ ఫ్రీ స్టైల్, 50 మీటర్ బ్యాక్ స్ట్రోక్ లో మూడు స్వర్ణాలను సాధించాడు మొహమ్మద్ అజీమ్.

## ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లాంబా ని మర్యాదపూర్వకంగా కలిసిన రేఖ బోయలపల్లి



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 17:**
సోమవారం రోజున హైదరాబాద్‌లో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లాంబా ని, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ కమలాక్షి రాజన్ ని, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ ని, ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కాల్వ సుజాత ని, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముగిలి సునీతా రావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, మహిళా కాంగ్రెస్‌ను తెలంగాణలో మరింత బలోపేతం చేయడం బూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, మహిళా కార్యకర్తల పాత్రను విస్తరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రతి ఒక్కరితో సమగ్రంగా చర్చించడం జరిగింది. ముఖ్యంగా మా జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లాంబా నుంచి తీసుకున్న విలువైన మార్గదర్శకాలు నాకు మరింత ప్రేరణనిచ్చాయి. మహిళా కాంగ్రెస్‌ను రాష్ట్రవ్యాప్తంగా మరింత శక్తివంతంగా నిర్మించేందుకు, ప్రతి మహిళా కార్యకర్తకు సాధికారత కల్పించేందుకు, నేను మరింత నిబద్ధతతో ముందుకు సాగడానికి ఈ సమావేశం ఎంతో బలాన్నిచ్చింది.

## 35మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు

**- గాంధీనగర్, కమలాపూర్ క్రాస్ వద్ద బీటీ రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన**

**- డిసెంబర్ 31 నాటికి పనులన్నీ నాణ్యతతో పూర్తి చేయాలన్న ఎమ్మెల్యే..**

**జయశంకర్ భూపాలపల్లి. వెలుతురు నవంబర్ 17:**
వచ్చే ఏడాది జనవరి లో జరుగనున్న మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని, జాతరకు వచ్చే భక్తుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో, భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ పనులకు సోమవారం శంకుస్థాపనలు చేశారు. ముందుగా రూ.25 కోట్లతో గాంధీనగర్(గణపురం మండలం) టు జంగాలపల్లి(ములుగు జిల్లా) పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.25 కోట్లతో కమలాపూర్(భూపాలపల్లి మండలం) టు పసరా(ములుగు జిల్లా) వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధ గిరిజన మేడారం సమ్మక్క%-% సారక్క జాతర సమీపిస్తున్న నేపథ్యంలో, జాతరకు వెళ్లే మార్గాలలో ఎక్కడా రోడ్ల కారణంగా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూడటమే సీఎం ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా ఈ మార్గాలల్లో బీటీ రోడ్ల విస్తరణ, పునరుద్ధరణ, మరమ్మత్తులు పనులను వేగంగా పూర్తి చేసి, మేడారం జాతర ప్రారంభం నాటికి అన్ని రహదారులను పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. సదరు కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయకుండా, నాణ్యత విషయంలో రాజీపడకుండా, నిర్దిష్ట గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## హైదరాబాద్ శిల్పారామంలో గాంధీ శిల్పా బజార్ ప్రారంభం









**హైదరాబాద్ వెలుతురు 2025, నవంబర్ 17:**
హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న శిల్పారామంలో అఖిల భారత హస్తకళల ప్రదర్శన- గాంధీ శిల్పా బజార్ (జీఎస్‌బీ) ఈ రోజు ప్రారంభమైంది. దీనిని జౌళి మంత్రిత్వ శాఖకు చెందిన డెవలప్మెంట్ కమిషనర్ (హస్తకళలు) రూపొందించిన సమగ్ర హస్తకళల క్లస్టర్ అభివృద్ధి పథకం (సీహెచ్‌డీఎస్) పరిధిలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్, హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ (ఏడీజీ) శ్రీమతి శ్రుతి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మార్కెట్ అవకాశాలను విస్తరించడం, హస్తకళా రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా కళాకారులకు దేశవ్యాప్తంగా ఆదరణ లభించేలా చేయడంలో కేంద్ర ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని శ్రీమతి పాటిల్ తెలియజేశారు. సంప్రదాయ చేతివృత్తులను ప్రోత్సహించడానికి, ఉపాధి కల్పనలో తోడ్పడటానికి, సుసంపన్నమైన భారతీయ వారసత్వాన్ని పరిరక్షించేందుకు జీఎస్‌బీ తరహా ఎగ్జిబిషన్లు కీలకమని ఆమె అన్నారు. హస్తకళా ఉత్పత్తులను ఎంచుకోవడం ద్వారా కళాకారులకు చేయూత అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పరిశ్రమల డైరెక్టొరేట్ జాయింట్ డైరెక్టర్ (ఎంఎస్‌ఎంఈ) శ్రీ కె.మధుకర్ బాబు, శిల్పారామం ప్రత్యేకాధికారి శ్రీ జి.కిషన్ రావు, చెన్నై సదరన్ రీజియన్ డెవలప్మెంట్ కమిషనర్ (హస్తకళలు) ప్రాంతీయ సంచాలకులు శ్రీ ఎ.లక్ష్మణ రావు, హైదరాబాద్ హస్తకళల సేవా కేంద్రం డెవలప్మెంట్ కమిషనర్ (హస్తకళలు) అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి ఎం. సువర్చల, కోల్ ఇండియా ఇన్చార్జి, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ కె.లక్ష్మా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఉత్పాదక మండలి (ఏపీపీసీ) గౌరవ ట్రెజరర్ శ్రీ పులి రాజారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ రాష్ట్రాల నుంచి వచ్చిన హస్త కళాకారులు రూపొందించిన కళాకృతులను ప్రదర్శించడానికి, వాటి అమ్మకాలను ప్రోత్సహించడానికి వీలుగా ఉచిత స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఫలితంగా గ్రామీణ జీవనోపాధికి తోడ్పాటు ఇవ్వడంతో పాటుగా, సంప్రదాయ కళా నైపుణ్యాలను స్వీకరించేందుకు ప్రోత్సాహం లభిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఉత్పాదక మండలి (ఆర్గనైజింగ్ బాడీ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టీ శ్రీనివాస రఘు మాట్లాడుతూ.. ఈ ఎగ్జిబిషన్ ను ప్రజలు సందర్శించి దేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని, కళా నైపుణ్యాన్ని తెలియజెప్పే వివిధ రకాల హస్తకళలకు ప్రోత్సాహం అందిస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. నవంబర్ 16 నుంచి 25 వరకు ఈ ఎగ్జిబిషన్ ను ప్రజలు సందర్శించవచ్చు. ఇది దేశం నలుమూలలకు చెందిన కళాకారులు రూపొందించిన హస్తకళలను వీక్షించి, కొనుగోలు చేసే అవకాశాన్నిస్తుంది.

## అంగన్వాడి చిన్నారులకూ విజయ పాలు

**- దేశంలోనే తొలిసారి పైలెట్ ప్రాజెక్ట్ గా ములుగు జిల్లా**
**- ఫలితాన్ని బట్టి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే యోచనలో ప్రభుత్వం**
**- పౌష్టికాహార లోపం లేని తెలంగాణను నిర్మించడమే లక్ష్యం.**
**- అందులో భాగంగానే ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలు పంపిణీ.**
**- తెలంగాణా రాష్ట్ర మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డా. దానసరి అనసూయ సీతక్క**







**ములుగు జిల్లా వెలుతురు నవంబర్ 17:**
ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం లోనే తొలిసారిగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రీస్కూల్ చిన్నారులకు 100 మి.లీ పాలను ప్రతీరోజు అందించే కార్యక్రమం నిర్వహించాడు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణా రాష్ట్ర మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డా. దానసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ రాష్ట్రంలోని పోషకాహార లోపాన్ని అధిగమించి మన తెలంగాణ రాష్ట్రాన్ని పోషకాహార లోప రహిత తెలంగాణగా మార్చడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని, అందులో భాగంగానే ఎక్కువగా వెనుకబాటు తనంతో ఉన్న మన ములుగు జిల్లాను ఈ కార్యక్రమానికి పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అంగన్వాడీ టీచర్లు క్రియాశీల పాత్ర వహించాలని తెలిపారు. ముఖ్యంగా తల్లితండ్రులను కలిసి అంగన్వాడీకేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించాలని సూచించారు. అలాగే కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా మన అంగన్వాడీ కేంద్రాలు పనిచేసేలా అంగన్వాడీలు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. అనంతరం వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడుతూ తల్లితండ్రులను ఎవరైతే పిల్లలు నిర్లక్ష్యం చేస్తారో వారి నుండి ఆస్తులను జప్తుచేసి తల్లితండ్రుల మీద మార్పిడి చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలి వివాహాలపై ఏర్పాటుచేసిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఆనం మాట్లాడుతూ బాల్యవివాహాలు పిల్ల అభివృద్ధికి విఘాతం అని, కానా బాల్య వివాహాలను అడ్డు ములుగును బాల్యవివ్ రా జిల్లా గా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ విషయంలో సీడీపీఓ లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు , ఇతర ఎంత కృషిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో రాష్ట్రంలోనే ఈ కార్యక్రమాన్ని మోడల్ గా తీసుకువచ్చిన మంత్రిగారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య విజయవంతానికి అంత కృషిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి తుల రవి స్వాగతోపన్యాసంలో జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాల తీరుతెన్నులను వివరించారు. అనంతరం ములుగు సీడీపీఓ శ్రీమతి కూచన శిరీష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాల పంపిణీని ప్రారంభించి ప్రీస్కూల్ చిన్నారులకు ఉచిత 100 మీ.లీ లీటర్ల పాలను అందించారు. ఈ కార్యక్రమంలో ITDA PO చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీ మహేందర్ జీ , గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి రేగ కల్యాణి, ములుగు ఆత్మ చైర్మన్, వివిధ ICDS ప్రాజెక్ట్ CDPO లు, DCPO ఓంకార్, DMC రమాదేవి, ICDS సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, DCPU, CHL, సఖి, DHEW తదితర విభాగాల సిబ్బంది మరియు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



**ఉపముఖ్యమంత్రి బట్టి, మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబులతో బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ భేటీ**

**వారిని కలిసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన జాజుల**

**బీసీ రిజర్వేషన్లపై సీఎం నేతృత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలి**

**సోమవారం రోజున జరుగుతున్న క్యాబినెట్ సమావేశంలో ఢిల్లీకి వెళ్లే అఖిలపక్ష తేదీని నిర్ణయించాలి**

**డిసెంబరు ఒకటో తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇండియా కూటమి తరపున బీసీ రిజర్వేషన్లపై పోరాడాలి**

**కేంద్రంపై రాష్ట్రం పోరాడి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలిపేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించాలి**

**బీసీ రిజర్వేషన్లు పెంచకుండా క్యాబినెట్లో స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్ కు గుణపాఠం చెపుతాం**

**కామారెడ్డి డిక్లరేషన్ హామీని నిలబెట్టుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే**

**కేంద్రాన్ని నిలదీయాల్సిన కాంగ్రెస్, ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాలు నిలదీయాలి చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం చేయాలి**

**బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడాల్సిన కాంగ్రెస్ పోరాడకపోతే బీసీలకు మొదటి ముద్దాయి కాంగ్రెస్**

**బీసీ బిల్లుకు ఆమోదం తెలపాల్సిన కేంద్రం ఆమోదించకపోతే బీసీలకు మొదటి దూషి బిజెపి నే**

**బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ తన కర్తవ్యాన్ని సంపూర్ణంగా నెరవేర్చాలి లేదంటే బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గురి కావాల్సి వస్తుంది , కేంద్రంపై కాంగ్రెస్ పోరాడితే కాంగ్రెస్ కు బీసీ సమాజం అండగా ఉంటుంది**

**సోమవారం రోజున జరుగుతున్న క్యాబినెట్లో ఎన్నికల నిర్ణయాన్ని వాయిదా వేయాలి**

**సచివాలయం మీడియా పాయింట్ వద్ద బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**

**ఈ కార్యక్రమంలో కుల సంఘాల అధ్యక్షుడు గణేష్ చారి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ యువజన సంఘం అధ్యక్షుడు శ్యామ్ కుర్మా**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 17:**

# దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని వదలం

- పాతాళంలో దాక్కున్నా పట్టుకుని శిక్షిస్తాం
- హోంమంత్రి అమిత్ షా హెచ్చరిక




**న్యూఢిల్లీ,నవంబర్ 17( వెలుతురు):**

ఢిల్లీ కారు పేలుడు నిందితులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుళ్ల నిందితులను ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. పాతాళంలో ఉన్నా వేటాడి పట్టుకొచ్చి మరీ కఠిన శిక్షలు పడేలా చేస్తామని హెచ్చరించారు. సోమవారం హరియాణా లోని ఫరిదాబాద్‌లో జరిగిన నార్తరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీ పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని మూలాల నుంచి నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు. 2025, నవంబర్ 11న భారీ పేలుడుతో దేశ రాజధాని ఢిల్లీ ఒక్కసారిగా ఉలిక్కిపడిన విషయం తెలిసిందే. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలోని ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఓ కారులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 15 మంది మృతి చెందగా.. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. యావత్ దేశాన్ని కుదిపేసిన ఈ ఘటనను ఉగ్రదాడిగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్‌ఐఏకి అప్పగించింది. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏన్‌ఐఏ విచారణ వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పలువురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు.. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. ఈ క్రమంలోనే ఢిల్లీ కారు పేలుడుకు సంబంధించి సోమవారం మరో వ్యక్తిని ఎన్‌ఐఏ అరెస్ట్ చేసింది. జమ్మూకాశ్మీర్‌కు చెందిన జాసిర్ బిలాల్ వాని అలియాస్ డానిష్?ను అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ కారు బ్లాస్ట్ కేసులో ప్రధాన నిందితుడు, ఆత్మాహుతి బాంబర్ డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో డానిష్‌కు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. బాంబ్ పేలుడు కోసం ఉమర్ నబీకి డానిష్ సాంకేతిక సహాయం అందించాడని.. డ్రోన్ల ద్వారా ఉగ్రవాద దాడులకు సహకరించాడని అధికారులు వెల్లడించారు.

# పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

- శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో ప్రారంభం



**తిరుచానూరు,నవంబర్17( వెలుతురు):**

తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన చేశారు. అనంతరం నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్తంభ తిరుమంజనం నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ..ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూలమూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో గజ వాహన సేవ, పంచమీ తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, అందుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి.వీరబ్రహ్మం, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, కంకణ భట్టార్ పి.శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈవో శ్రీ శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు.

# సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాలు

- ప్రత్యేక అవసరాల పిల్లలకు పంపిణీ
- సమగ్ర శిక్ష ఏపీసీ ఎం.రజనీకుమారి

**విజయవాడ,నవంబర్ 17( వెలుతురు):**

ఎన్‌టీఆర్ జిల్లాలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అయిదు ప్రాంతాల్లో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.రజనీకుమారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్లలోపు ఉండి, సదరం సర్టిఫికెట్ ఉన్న, పాఠశాలలో నమోదైన విద్యార్థులు అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కోసం తమ మండల భవిత కేంద్రాల్లోని ఐఈఆర్‌పీలను సంప్రదించవచ్చున్నారు. విజయవాడ అర్బన్‌కు సంబంధించి ఈ నెల 18న ఎంకే బేగ్ హైస్కూల్లో శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 19న మైలవరం లక్కిరెడ్డి హనిమిరెడ్డి హైస్కూల్లో, ఈ నెల 20న తిరువూరు నియోజకవర్గంలోని కంభంపాడు జెడ్‌పీహెచ్‌ఎస్‌లో శిబిరాలు ఉంటాయన్నారు. ఇదేవిధంగా ఈ నెల 21న నందిగామ జెడ్‌పీహెచ్‌ఎస్, నవంబర్ 22న జగ్గయ్యపేట నియోజకవర్గంలోని చిల్లకల్లు జెడ్‌పీహెచ్‌లో శిబిరాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆయా నియోజకవర్గాల పరిధిలోని వారు శిబిరాలను సద్వినియోగం చేసుకొని అలిమ్కో ద్వారా ఉచితంగా ఉపకరణాలు పొందేందుకు తగిన ధ్రువీకరణపత్రాలతో పేర్లు నమోదు చేయించుకోవాలని రజనీకుమారి తెలిపారు.

# మంత్రి సత్యకుమార్ పేరుతో నకిలీ టిటిడి లెటర్లు

- విజయవాడ కమిషనర్‌కు ఫిర్యాదు

**విజయవాడ,నవంబర్ 17( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేరుతో నకిలీ టీటీడీ లెటర్ల జారీపై విజయవాడ నగర కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. గత కొద్ది రోజులుగా మంత్రి పేరుతో నకిలీ టీటీడీ లెటర్లు జారీ చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు కమిషనర్ కు సోమవారం నాడు మంత్రి సత్యకుమార్ పీఏ ఫిర్యాదు చేశారు. అయితే, టీటీడీ ఫేక్ లెటర్ల విషయాన్ని మంత్రి కార్యాలయం దృష్టికి బాధితులు తీసుకొచ్చారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ పేరుతో ఉన్న నకిలీ టీటీడీ ఫేక్ లెటర్ల జారీపై దర్యాప్తు చేయాలని పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు లెటర్ ను మంత్రి పీఏ అందజేశారు. ఇక, కేసును రిజిస్టర్ చేసి దర్యాప్తు చేపడతామని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు చెప్పారు. టీటీడీ ఫేక్ లెటర్లు ఇచ్చే వారి విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని కోరారు. బాధితులు మోసపోవద్దని కమిషనర్ రాజశేఖర్ బాబు కోరారు.

# గిగ్ వర్కర్లకు ఇక రక్షణ కవచం

- వెట్టినుంచి విముక్తితో పాటు ఉద్యోగ భద్రత
- సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా బిల్లు
- చర్చించి ఆమోదించిన తెలంగాణ కేబినేట్




**హైదరాబాద్,నవంబర్ 17( వెలుతురు):**

తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ భేటీలో 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లు-2025'పై చర్చించిన అనంతరం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించింది. కేబినెట్ ఆమోదం పొందిన ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే దేశంలోనే తొలిసారిగా సమగ్ర గిగ్ వర్కర్ల చట్టం తెచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుంది. ఇకపై గిగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రామిక వర్గంగా గుర్తిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 3 లక్షల నుంచి 4 లక్షల వరకు గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం రవాణా (మొబిలిటీ), డెలివరీ, లాజిస్టిక్స్ రంగాల్లో పనిచేస్తున్నారు. వీరు సాధారణంగా వారానికి 7 రోజుల పాటు రోజుకు 10 నుంచి-12 గంటల చొప్పున వర్క్ చేస్తున్నారు. వీరి ఆదాయంలో ప్లాట్‌ఫామ్‌లు 20 నుంచి 30శాతం వరకు కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో వారికి స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత లేకుండాపోవడం ప్రధాన సమస్యగా ఉంది. తాజా బిల్లులో గిగ్ వర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు' పేరుతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయనుంది. ఈ బోర్డు గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాల అమలు, నిధుల పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతుంది. అగ్రిగేటర్లకు చెల్లించే సొమ్ములో 1-2 శాతం వాటాను గిగ్ వర్కర్ల సంక్షేమ నిధికి మళ్లించనున్నారు. దీనికి తోడు ప్రభుత్వం తరఫున సీఎస్ఆర్ ఫండ్స్, విరాళాలు, గ్రాంట్లను ఈ నిధికి అందజేస్తుంది. ప్లాట్‌ఫామ్‌ల చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? అనేది పర్యవేక్షించేందుకు రియల్-టైమ్ 'వెల్ఫేర్ ఫండ్ ఫీ వెరిఫికేషన్ సిస్టమ్ అందుబాటులోకి తేనున్నారు. స్విగ్గీ, జొమాటో, జెప్టో, ఉబర్, ఓలా వంటి ప్లాట్ ఫామ్‌లు, కార్మికుల మధ్య తలెత్తే వివాదాలను ఇన్‌టైంలో పరిష్కరించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్ రిడ్రెసల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముసాయిదాలో పొందుపరిచింది. ఇందులో భాగంగా గిగ్ కార్మికుల జీతాల చెల్లింపులో ఆలస్యం, మోసాలు, అకారణంగా అకౌంట్లు సస్పెండ్? చేయడం.. లాంటి సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారులను నియమిస్తారు. 100 మందికి పైగా కార్మికులు ఉండే ప్రతి పెద్ద ఎ÷-లాట్‌ఫామ్‌లో 'అంతర్గత వివాద పరిష్కార కమిటీ'ని తప్పనిసరిగా ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ఈ కమిటీల ద్వారా పరిష్కారం లభించకపోతే, పైస్థాయిలో అప్పీలేట్ అథారిటీకి వెళ్లే అవకాశం ఉంటుంది. ఇందుకోసం బిల్లులో ప్రత్యేక నిబంధనలు పొందుపరిచారు. కార్మికులు లేదా ఎ÷-లాట్‌ఫామ్‌లు గ్రీవెన్స్ అధికారులు ఇచ్చిన నిర్ణయంపై సంతృప్తిచెందకపోతే వారు అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించే అవకాశం ఉంది. ఈ అథారిటీ స్వతంత్రంగా విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకోనుంది. తద్వారా కార్మికులకు న్యాయపరమైన భరోసా దక్కుతుంది. చట్టం అమల్లోకి వస్తే ఆయా ప్లాట్‌ఫామ్‌లు ఇకపై ఉద్యోగులను అకారణంగా తొలగించలేవు. ఎవరైనా ఉద్యోగిని తొలగించాలంటే కనీసం ఏడు రోజుల ముందు నోటీసు ఇవ్వడం తప్పనిసరి. గతంలో ప్లాట్‌ఫామ్‌లు గిగ్ వర్కర్ల అకౌంట్లను ఒక్కసారిగా నిలిపివేసేవి.

దీనివల్ల కార్మికులు ఉన్నఫళంగా రోడ్డునపడేవారు. తాజా బిల్లులో కస్టమర్ భద్రతకు ముప్పు కాని సందర్భాల్లో.. ఏ వర్కర్‌నైనా తొలగించాలంటే కనీసం ఏడు రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలనే నిబంధన పెట్టారు. పని కేటాయింపు, తొలగింపు.. తదితర అంశాల్లో వివక్ష లేకుండా ఉండేందుకు, ప్లాట్‌ఫామ్‌లు ఉపయోగిస్తున్న అల్గారిథమ్‌లు పారదర్శకంగా ఉండేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం గిగ్ వర్కర్లకు పని కేటాయింపులు, బోనస్‌లు, రేటింగ్‌లు, అకౌంట్ సస్పెన్షన్‌లు పూర్తిగా సాఫ్ట్‌వేర్ అల్గారిథమ్‌పై ఆధారపడి నడుస్తున్నాయి. వీటిలో వివక్ష, అన్యాయానికి తావులేకుండా బిల్లులో 'అల్గారిథమ్ ట్రాన్సపరెన్సీ'ని తప్పనిసరి చేస్తున్నారు. దీని ద్వారా కార్మికులు తమ పనిపై ప్రభావం చూపే నిర్ణయాలు ఎలా తీసుకుంటున్నారో తెలుసుకునే హక్కు పొందుతారు. గిగ్‌వర్కర్ల బిల్లు రూపకల్పన నుంచి ఆమోదం వరకు ప్రభుత్వం శాస్త్రీయంగా ముందుకు వెళ్తున్నది. ముందుగా రాష్ట్రంలో 1,300 మంది గిగ్ వర్కర్లపై సర్వే నిర్వహించి, వారు ఎదుర్కొంటున్న సమస్యల ఆధారంగా బిల్లులో పలు అంశాలు పొందుపరిచింది. 2024 జనవరి నుంచి 2025 జూన్ వరకు అగ్రిగేటర్లు, గిగ్ వర్కర్ల సంఘాలు, నిపుణులు, న్యాయవేత్తలతో ఆరుసార్లు సంప్రదింపులు చేపట్టి.. పలు మార్పులు చేర్పులు చేసింది. న్యాయశాఖ పరిశీలన అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 14 నుంచి మే 19 వరకు బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. 66 సూచనలు, అభ్యంతరాలు అందగా.. వీటిలో చాలా అంశాలను బిల్లులో పొందుపరిచారు.

# బిజెపి గెలిస్తే ఇవిఎంల ట్యాంపర్

- మీరు గెలిస్తే ప్రజాస్వామ్యబద్ధమా
- జూబ్లీహిల్ ఓటమితో కుంగిపోయేది లేదు
- కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ ఈటెల రాజేందర్



**హైదరాబాద్,నవంబర్ 17( వెలుతురు):**

ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజమే అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గెలిచినా, ఓడినా.. అధికారం ఉన్నా, లేకపోయినా దశాబ్దాలుగా కాషాయ జండా పట్టుకుని ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. గెలిస్తే బీజేపీ వాళ్ళు ఈవీఎంలను ఏదో చేశారని అంటున్నారు. మరి జూబ్లీహిల్స్ ఎన్నికలో ఈవీఎం మేనేజ్ చేశారా?, దొంగ ఓట్లు నమోదు చేయించారా?. తెలంగాణలో, కర్ణాటకలో కూడా మీరే గెలిచారు, మరి అక్కడ కూడా అలానే చేశారా?. మీరు గెలిస్తే ఒక న్యాయం.. మేము గెలిస్తే ఓట్ చోరీ అని అంటారా?. ఏం చేస్తావో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి, ఇలాంటి ఆరోపణలు కాదు. బరిగీసి కొట్లాడే తత్వం లేనప్పుడు పార్టీ ముందుకు పోయే అవకాశం లేదు. అధికార పార్టీ హంగుల వల్ల ఉపఎన్నికల్లో గెలుస్తుంది. పార్టీ అంటే నాయకులు అందరూ బాధ్యత తీసుకుంటారు. కిషన్ రెడ్డి గారినో, ఇంకొకరినో బాధ్యులు చెయ్యలేం. జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే చనిపోయిన వెంటనే బీజేపీ తిరిగి ఉంటే ఫలితం వేరుగా ఉండేదన్నారు. వేలాది మంది బీజేపీ కారకర్తలు, వందల మంది నాయకుల భవిష్యత్తు కోసం మాట్లాడుతున్నా.. సీఎం, మంత్రులు, కొంతమంది అవగాహన లేని నాయకులు మాట్లాడుతున్న మాటలు వింటున్నా అని ఎంపీ ఈటల చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. బీజేపీ కార్యకర్తల్లారా.. జూబ్లీహిల్స్ ఎన్నిక ఓడిపోగానే కుంగిపోవద్దని, భవిష్యత్తు మనదే అని అన్నారు. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్‌తో అధికారం లోకి రాలేమని.. కులం, మతం పునాది మీద రాజకీయాలు శాశ్వతంగా నడవవన్నారు. 'నారాయణఖేడ్, పాలేరు హుజూర్నగర్, నాగార్జున సాగర్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అన్నిటిలో అధికార పార్టీ గెలిచింది. కేసీఆర్ అహంకారం అణచడానికి దుబ్బాకలో బీజేపీని గెలిపించారు. అన్యాయానికి న్యాయానికి.. ఆత్మగౌరవానికి అహంకారానికి.. ధర్మానికి అధర్మానికి జరిగిన హుజురాబాద్ ఎన్నికల్లో ధర్మం గెలిచింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఆ ఎన్నిక కోసం ఎదురుచూశారు. స్వయంగా కేసీఆర్ వచ్చి దళితబంధు ప్రకటించినా గెలవలేకపోయారు. తెలంగాణ వచ్చిన తరువాత 9 ఉప ఎన్నికలు జరిగితే.. 7 సార్లు అధికార పార్టీనే గెలిచింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో గెలిచింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ అనేక ప్రలోభాలు పెట్టి మరీ గెలిచారు. కేసీఆర్ ఎన్ని చేశారో వీరు కూడా అవే చేశారు. కాంగ్రెస్ పార్టీకి హుజురాబాద్ లో వచ్చిన ఓట్లు 3016. దుబ్బాకలో, మునుగోడు డిపాజిట్ కోల్పోయింది. మరి డిపాజిటు కోల్పోయిన పార్టీ మొన్న ఎలా అధికారంలోకి వచ్చింది. ఒక్క బై ఎలక్షన్ ఓడిపోగానే బీజేపీ పని అయిపోతుందా?. రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారు ఎవరూ అలా మాట్లాడరు' అని ఎంపీ ఈటల అన్నారు. 'బీహార్ ఎన్నికలు ఒక ప్రభంజనం. ఒళ్ళు వంచి పని చేస్తే విజయం మనదే. కార్యకర్తలు, నాయకులు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు చూసి బాధపడకండి. భవిష్యత్తు మనదే. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం అందరం బాధ్యత తీసుకుంటున్నాం.ప్రజలకు సేవ చేయడం వల్లనే దేశ వ్యాప్తంగా బీజేపీకి ప్రజలు ఓట్లు వేస్తున్నారు.ఒకాయన అధికారం పోతుందని, ఇంకొకరు సానుభూతితో పోటీ పడ్డారు. నా వ్యక్తిగత అభిప్రాయం.. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్ తో అధికారంలోకి రాలేము. బీహార్లో మాకు ఇన్ని సీట్లు వచ్చాయి అంటే అందరి మద్దతు ఉంది. ట్రిపుల్ తలాక్ లాంటివి పని చేసాయి. మా సర్ సంగ్ చాలక్ ఒక గొప్ప మాట చెప్పారు.. ఒక జాతిని విస్మరించి దేశాన్ని నిర్మాణం చేయలేమని చెప్పారు. మోడీ గారు ప్రధాని కాగానే ఒక మెసేజ్ ఇచ్చారు. ప్రజలకు ఇప్పటి వరకు ఏం చేసావు, ఇక ముందు ఏం చేస్తావు అని చెప్పి ప్రజలను ఓట్లు అడగాలి' అని ఎంపీ ఈటల చెప్పారు.

# ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

- ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్
- ఎన్ఐఎ కస్టడీకి అప్పగించిన పాటియాల కోర్టు

**న్యూఢిల్లీ,నవంబర్ 17( వెలుతురు):**

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన భారీ పేలుడు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేలుడుకు పాల్పడిన ఉమర్‌కు సహకరించిన నిందితుడు అమీర్ రషీద్ అలీని కట్టుదిట్టమైన భద్రత మధ్య పాటియాలా హౌస్ కోర్టు కాంప్లెక్స్‌లోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ముందు సోమవారం నాడు హాజరుపరిచారు. ఈ మేరకు 10 రోజుల ఎన్‌ఐఏ కస్టడీకి కోర్టు ఆదేశించింది. ఆ వెంటనే రషీద్‌ను ఎన్‌ఐఏ కార్యాలయానికి అధికారులు తరలించారు. అమీర్ రషీద్ అలీని కోర్టుకు హాజరుపరిచే సమయంలో మీడియాను అనుమతించలేదు. కోర్టు కాంప్లెక్స్ చుట్టూ ఢిల్లీ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మోహరించారు. అల్లర్ల వ్యతిరేక టీమ్‌నూ సిద్ధం చేశారు. నవంబర్ 10న జరిగిన ఢిల్లీ పేలుడు ఘటనలో 10 మంది మృతిచెందగా, 13మంది గాయపడ్డారు. ఐఈడీ అమర్చి పేల్చిన ఐ20 కారు అమీర్ పేరుతో రిజిస్టర్ కావడంతో ఎన్‌ఐఏ అతన్ని అదుపులోకి తీసుకుంది. సూసైడ్ బాంబర్ ఉమర్ నబీతో కలిసి ఈ దాడికి అమీర్ రషీద్ కుట్రపన్నినట్టు ఎన్‌ఐఏ వెల్లడించింది. అమీర్ జమ్మూకశ్మీర్‌లోని పంపోర్‌కు చెందిన వ్యక్తి కాగా, ఉమర్ ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ్ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. తదుపరి విచారణలో భాగంగా ఉమర్ ఉపయోగించిన మరో కారునూ ఎన్‌ఐఏ స్వాధీనం చేసుకుంది. ఇంతవరకూ గాయపడిన బాధితులతో సహా 73మంది సాక్ష్యులను ఎన్‌ఐఏ విచారించింది. మరోవైపు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్ కేసులో ప్రమేయం, మోసం, ఫోర్జరీకి పాల్పడిన ఆరోపణలపై అల్-ఫలాహ్ యూనివర్శిటీ చైర్మన్‌కు ఢిల్లీ పోలీసులు రెండు సమన్లు జారీ చేశారు. యూజీసీ, ఎన్ఏఏసీ లేవనెత్తిన ఆందోళనలపై రెండు ఎఫ్ఐఆర్‌లనూ నమోదు చేశారు. యూనివర్శిటీ గుర్తింపు క్లెయిమ్స్‌పై జరిపిన సమీక్షలో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్టు గుర్తించారు.




# హత్యలు చేసి డోర్ డెలివరీ చేసిన వైసిపి

*గత ప్రభుత్వంపై మంత్రి సత్యకుమార్ విమర్శలు*

**విజయవాడ,నవంబర్ 17( వెలుతురు):**

జగన్ హయాంలో హత్యలు చేసి డోర్ డెలివరీ చేశారని సంచలన ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీలకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. సోమవారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.రానున్న రోజుల్లో స్వర్ణాంధ్రప్రదేశ్‌ని వికసిత్ భారత్‌గా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. ఈనేపథ్యంలోనే రూ.87 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. 740 ఏకలవ్య మోడల్ స్కూల్స్ తీసుకువచ్చి గిరిజన విద్యార్థుల విద్యని అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. సోళ్ల బుజ్జిరెడ్డికి ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పదవీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అవగాహన కలిగిన అనుభవం ఉన్న వాళ్లని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంపిక చేశారని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి ఘటన

**- జంతర్‌మంతర్ వద్ద దళజత సంఘాల ధర్నా**

**న్యూఢిల్లీ,నవంబర్ 17( వెలుతురు):**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ ఢిల్లీ జంతర్ మంతర్‌లో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. సీజేఐ గవాయ్‌పై బూటు దాడిని నిరసిస్తూ మందకృష్ణ.. ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. ఈ ధర్నాకు మద్దతు తెలుపుతూ దళిత సంఘాల నేతలు, కార్యకర్తలు భారీగా ఢిల్లీకి చేరుకుని ఆందోళనకు దిగారు. దేశంలోని 30 కోట్ల మంది దళితులపై దాడిగా తాము భావిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. భారత రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా విశ్వాసాలు, ధర్మాల ముసుగులో ఎవరైతే ఎస్సీలపై దాడులకు పాల్పడుతున్నారో, అవమానిస్తున్నారో వారిని దళిత సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ..'ధర్మం, విశ్వాసాల ముసుగులో దళితులపై దాడి చేస్తున్న వారికి గుణపాఠం నేర్పుతాం అన్నారు. అమరావతిలో గవాయ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం వచ్చిన తర్వాతే తనలాంటి దళితుడు చీఫ్ జస్టిస్ అయ్యారని చెప్పారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారానే ఇవ్వన్ని సాధ్యమయ్యాయి. రాజ్యాంగాన్ని బలహీనం చేసే కుట్రలు ఈ దేశంలో జరుగుతున్నాయి. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసే కుట్రలు చేస్తున్నారు. అంతేకాకుండా 30కోట్ల మంది దళితులను అవమానించడం, చిన్నచూపు చూడడం, కించపరిచేలా ఈ దేశంలో సంఘటనలు జరుగుతున్నాయి. చట్టాల ముందు అందరూ సమానమై ఉంటే చీఫ్ జస్టిస్‌పై దాడి జరిగితే చర్యలు ఎందుకు తీసుకోలేదు. చట్టాలు వారికి వర్తించవా?. దాడి చేసిన వ్యక్తిపై ఎందుకు కేసు పెట్టలేదని మందకృష్ణ ప్రశ్నించారు. జార్ఖండ్ హైకోర్టులో జడ్జిపై ఒక న్యాయవాది వ్యాఖ్యలు చేస్తే కేసు పెట్టారు. తెలంగాణలో ఓ రౌడీషీటర్ ఎన్‌కౌంటర్ అయితే దానిపై మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ఆధర్మం ఈ ధర్మం పేరిట మమ్మల్ని ఊరికి దూరంగా నెట్టివేశారు. మాకు చదువు, గౌరవం లేకుండా చేసేందుకు పాత వ్యవస్థను తిరిగి తీసుకొచ్చే విధంగా పరిస్థితి ఉంది. అద్దెకు ఉండేందుకు దళితులకు ఇల్లు ఇవ్వమని కరీంనగర్‌లో కొందరు బోర్డు పెట్టారు. దేశంలో ఇంకా అంటరానితనం కొనసాగుతోంది. సీజేఐ జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందే' అని డిమాండ్ చేశారు.

## 19న పుట్టపర్తికి ప్రధాని మోడీ రాక

**అమరావతి,నవంబర్17( వెలుతురు):**
పుట్టపర్తి సత్యసాయిబాబా జయంతి వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నెల 19న పుట్టపర్తిలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. భక్తులకు ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల కోసం ముగ్గురు ఐఏఎస్ అధికారులను నియమించింది. గోపాలకృష్ణ, గోవిందరావు, కల్యాణ్ చక్రవర్తికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించింది. అంతేకాకుండా సమీప జిల్లాలకు చెందిన జేసీ, 9 మంది డిప్యూటీ కలెక్టర్లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## లారీని ఓవర్ టేక్ చేయబోయి మృతి

**గుంటూరు,నవంబర్ 17( వెలుతురు):**
గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కురగల్లు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ద్విచక్రవాహనదారుడు అదుపుతప్పి కిందపడిపోయాడు. లారీ అతడి మీద నుంచి వెళ్లడంతో.. అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

## ఎసిబికి చిక్కిన డిప్యూటి తాసిల్దార్

**భద్రాద్రి కొత్తగూడెం,నవంబర్ 17( వెలుతురు):**
ఎసిబికి మరో లంచావతారం చిక్కాడు. లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ డిప్యూటీ తహసీల్దార్ ఏసీబీ వలకు చిక్కాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ రమేశ్ అధ్వర్యంలో దాడులు నిర్వహించారు. కార్యాలయంలో డీలర్ల నుంచి రూ. 30వేలు లంచం తీసుకుంటూ డిప్యూటీ తహసీల్దార్ పాష, సహాయకుడు విజయ్.. ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

## ఓఎల్ఎక్స్‌లో గిద్దలూరు తాసిల్దార్ ఆఫీస్ అమ్మకం

**- ఆకతాయి పోస్ట్‌పై పోలీసుల దర్యాప్తు**

**ఒంగోలు,నవంబర్ 17( వెలుతురు):**
సెకండ్ హ్యాండ్ వస్తువులను అమ్మడానికి, కొనడానికి ఉపయోగించే 'ఓఎల్ఎక్స్'ను ఓ దుండగుడు దుర్వినయోగం చేశాడు. ఏకంగా తాసిల్దార్ కార్యాలయాన్నే అమ్మకానికి పెట్టాడు. చిన్న చిన్న వస్తువుల దగ్గరినుంచి భారీ స్థలాల వరకు అన్ని రకాల వాటిని ఓఎల్ఎక్స్‌లో అమ్మకానికి వస్తూ ఉంటాయి. ప్రకాశం జిల్లాలో షాక్‌తో పాటు మనల్ని షేక్ చేసే సంఘటన ఒకటి వెలుగు చూసింది. ఓ ఆకతాయి రెచ్చిపోయి గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయాన్ని ఓఎల్ఎక్స్‌లో అమ్మకానికి పెట్టాడు. అది కూడా కేవలం 20 వేల రూపాయలకే ఎమ్మార్వో ఆఫీస్ అమ్ముతానంటూ పోస్టు పెట్టాడు. సోషల్ మీడియాలో ఇందుకు సంబంధించిన పోస్టు వైరల్‌గా మారింది. గిద్దలూరు ఎమ్మార్వో దృష్టికి కూడా విషయం వెళ్లింది. ఆయన వెంటనే పోలీసులను ఆశ్రయించారు. ఎమ్మార్వో ఆఫీస్‌ను ఓఎల్ఎక్స్‌లో అమ్మకానికి పెట్టడంపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు

**- కొత్త గౌడ్‌లైన్స్‌లో ప్రభుత్వం జివో విడుదల**

**అమరావతి,నవంబర్ 17( వెలుతురు):**
గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అంతర్ జిల్లా బదిలీలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. స్పౌజ్ గ్రౌండ్స్ ఆధారంగా ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌ఫర్‌కు అనుమతిస్తూ కొత్త గైడ్‌లైన్స్‌తో పాటు జీవోను రిలీజ్ చేసింది. ఈ ఆర్డర్లు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది సచివాలయ సిబ్బందికి ఉపశమనం కలిగించనున్నాయి. అయితే, ఈ బదిలీలు పూర్తిగా ఉద్యోగుల స్వచ్ఛంద రిక్వెస్ట్ ఆధారంగా మాత్రమే అమలు కానున్నాయి. అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అప్లికేషన్ సమర్పించాలని వెల్లడించింది. అయితే, ట్రాన్స్‌ఫర్లు రిక్వెస్ట్ బేసిస్ మీద మాత్రమే అర్హులు అని ఏపీ సర్కార్ తెలిపింది. హజ్‌బెండ్/ వైఫ్ ఇద్దరిలో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండాలనే నిబంధన ఉంది. ప్రైవేట్ ఉద్యోగి అయితే స్పౌజ్ గ్రౌండ్స్ వర్తించదని పేర్కొనింది. ఇక,డిసిప్లినరీ లేదా ఏసీబీ కేసులు ఉన్నవారికి ట్రాన్స్‌ఫర్ కి అర్హత లేదన్నారు. అలాగే, నో డ్యూస్ సర్టిఫికేట్లు తప్పనిసరి చేసింది. మెరిట్ ర్యాంక్ ఆధారంగా సీనియారిటీ లిస్టులు ఉండనున్నాయి.

## హిందూపురం వైఎస్‌ఆర్సీపీ కార్యాలయంపై దాడి

**- దాడిశెట్టి రాజా అధ్యక్షతన కాకినాడలో నిరసనలు**

**కాకినాడ,నవంబర్ 17( వెలుతురు):**
హిందూపురం వైఎస్‌ఆర్సీపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైయస్ఆర్ సిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన కాకినాడ బాలజి చెరువు వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా మాట్లాడుతూ హిందూపురంలో వైఎస్‌ఆర్సిపి కార్యాలయంపై జరిగిన దాడిని ఖండించారు. ఇలాంటి దాడుల సంస్కృతి రాష్ట్రంలో మంచిది కాదని ప్రభుత్వం వెంటనే దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వంగా గీతా, మాజీ ఎంపీ తోట నరసింహం, వై.యస్.ఆర్ సిపి ప్రత్తిపాడు ఇంచార్జ్ ముద్రగడ గిరి, వై.యస్.ఆర్ సిపి పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు, వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడుగు నాగమణి, కాకినాడ సిటీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి వెంకట లక్ష్మి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, కాకినాడ జిల్ల, సిటీ అనుబంధ పదవుల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మరో 15 ఏళ్లు కాంగ్రెస్‌దే అధికారం

**- జూబ్లీహిల్స్ ఫలితమే నిదర్శనం**

**- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి**

**- మిర్యాలగూడలో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్**




**మిర్యాలగూడ,నవంబర్17( వెలుతురు):**
మరో 15 ఏళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో ఇది రుజువైందని చెప్పారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి వద్ద రింగురోడ్డు పనులకు మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఒక పార్టీకి డిపాజిట్ గల్లంతైందని.. మరో పార్టీ కుటుంబ కలహాలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అన్ని సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారి ద్వారా అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. స్థానిక ఎన్నికలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికల్లో మిర్యాలగూడ ప్రజలు కాంగ్రెస్‌కి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రూ.180.25 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు మంత్రులు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి సింగిల్ రోడ్డును, డబుల్ రోడ్డుగా చేస్తామని పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మిర్యాలగూడ కేఎన్ఎం డిగ్రీ కాలేజీని.. ప్రభుత్వ కాలేజీగా మార్చింది తామేనని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ దక్కలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాలుగు ముక్కలైందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలను విమర్శించేందుకు కూడా తమకు నోరు రావట్లేదని దెప్పిపొడిచారు. తెలంగాణలో మరో 15 ఏళ్లు తామే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యకర్తల కృషి కారణమన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని రెండేళ్లలో చేసి చూపించామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర చెల్లించడంతోపాటు 48 నుంచి 72 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఉత్తమ్ తెలిపారు.

# సౌదీ ప్రమాదంలో విద్యానగర్‌లో విషాదం

**- ఒకే కుటుంబానికి చెందిన 18మంది మృతి**

**- కుటుంబీలకు కిషన్ రెడ్డి, పిసిసి చీఫ్‌ల పరామర్శ**



**హైదరాబాద్,నవంబర్ 17( వెలుతురు):**
సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది మృతి చెందారు. దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర విషాదం అలముకుంది. నజీరుద్దీన్ మృతితో స్థానికులు కన్నీరు పెట్టారు. నసీరుద్దీన్ ఓ విశ్రాంత రైల్వే ఉద్యోగి. తన కుటుంబ సభ్యులతో కలిసి మక్కా యాత్రకు వెళ్లారు. అంతలోనే ఈ ఘోర ప్రమాదం వారి కుటుంబాన్ని కబళించింది. విషయం తెలుసుకున్న నసీరుద్దీన్ బంధువులు, స్నేహితులు అతడి నివాసం వద్దకు చేరుకున్నారు. ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. బాధిత కుటుంబ బంధువులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్.. నసీరుద్దీన్ ఇంటికి వెళ్లి ఆయన బంధువులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఆ దిశగా చర్యలు మొదలు పెట్టినట్లు చెప్పారు. మరోవైపు నసీరుద్దీన్ ఇంటి వద్ద రోదనలు మిన్నంటాయి. ఒకే కుటుంబంలో 18 మంది ప్రాణాలు కోల్పోవడాన్ని నమ్మలేకపోతున్నామంటూ ఆయన బంధువులు, స్నేహితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు 18 మంది అంత్యక్రియలను సౌదీలోనే నిర్వహించనున్నట్లు నసీరుద్దీన్ బంధువులు పేర్కొన్నారు. మరోవైపు ఇదే ప్రమాదంలో.. హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పురాకు చెందిన ఐదుగురు మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్ పరామర్శించారు. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీళ్లంతా హైదరాబాద్ వాసులేనని తెలంగాణ హజ్ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. మృతి చెందిన వారిలో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నట్లు పేర్కొంది. మొత్తం నాలుగు ట్రావెల్ ఏజెన్సీల ద్వారా ఈనెల 9న హైదరాబాద్ నుంచి వీరంతా ఉమ్రాకు బయల్దేరారు. విజయవంతంగా మక్కా యాత్ర పూర్తిచేసుకుని మదీనాకు వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు 25 కి.మీ దూరంలో బస్సు-డీజిల్ ట్యాంకర్ ఢీకొన్నాయి.

# ఆపరేషన్ సింధూర్ పాఠాలు నేర్పింది

**- ఇది కేవలం ట్రైలర్ మాత్రమే**

**- పాక్ మళ్లీ తెగిస్తే ఇక అంతే సంగతులు**

**- చాణక్య రక్షణ సదస్సులో జనరల్ ద్వివేది**




**న్యూఢిల్లీ,నవంబర్ 17( వెలుతురు):**
పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై జరిపిన మిలటరీ చర్య 'ఆపరేషన్ సిందూర్' నుంచి తాము పాఠాలు నేర్చుకున్నామని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. గతేడాది చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఒక ట్రైలర్ మాత్రమేనని, పొరుగుదేశం మళ్లీ దారి తప్పితే గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సోమవారంనాడిక్కడ జరిగిన 'చాణక్య రక్షణ సదస్సు'లో ఆయన మాట్లాడుతూ, 88 గంటలపాటు సాగించిన 'ఆపరేషన్ సిందూర్' ఒక ట్రైలర్ మాత్రమేనని అన్నారు. 'భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లు ఎదురైనా తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ తిరిగి దారి తప్పితే ఎలా బాధ్యతగా వ్యవహరించాలో గుణపాఠం నేర్పిస్తాం' అని జనరల్ ద్వివేది అన్నారు. ఎప్పుడు ఆపరేషన్ చేపట్టినా దాని నుంచి కొన్ని విషయాలు నేర్చుకోవడం జరుగుతుందని, త్రివిధ దళాల మధ్య సమన్వయం, సరఫరాలు సక్రమంగా అందేలా చూసుకోవడం, ప్రతి దశలోనూ ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వంటివి చాలా కీలకమైనవిగా 'ఆపరేషన్ సిందూర్' నుంచి గ్రహించినట్టు చెప్పారు. అతి తక్కువ సమయం లోనే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, ప్రతి దశలోనూ సకాలంలో నిర్ణయాలు తీసుకోవడం అనివార్యమని చెప్పారు. బలగాల మధ్య సమన్వయం చాలా అవసరమని, అందులోనూ యుద్ధాలు ఇవాళ బహుళ మాధ్యమాల్లో జరుగుతున్నాయని అన్నారు. భూమి, ఆకాశం, సైబర్ రంగం, సమాచార యుద్ధం... వెరసి సమగ్ర యుద్ధం అవుతోందన్నారు. ఆర్మీ మాత్రమే యుద్ధం సాగించలేదని, ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా యుద్ధం సాగించాల్సి ఉంటుందని చెప్పారు. ఇవాళ యుద్ధం అంటూ వస్తే ఎన్ని గంటలు జరుగుతుందో చెప్పలేమని, ఆపరేషన్ సిందూర్ 88 గంటలపాటు సాగించామని, వచ్చేసారి నాలుగు నెలలైనా కావచ్చు, నాలుగేళ్లు పట్టవచ్చని అన్నారు. ఇలాంటప్పుడు యుద్ధానికి సరిపడినన్ని ఆయుధాలు మన వద్ద ఉన్నాయా? అనేది చూసుకోవాలని, లేనిపక్షంలో అందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రఘటన అనంతరం భారత్ తీసుకువచ్చిన 'న్యూ నార్మల్' విధానంపై మాట్లాడుతూ, ఒకే సమయంలో చర్చలు, ఉగ్రవాదం కొనసాగలేవని చాలా స్పష్టంగా ఈ విధానంలో చెప్పడం జరిగిందన్నారు. ఒక దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుంటే, అది ఇండియాకు ఆందోళన కలిగించే విషయమని, ప్రగతిని ఇండియా కోరుకుంటోందని, అందుకు అవరోధం కలిగించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. శాంతియుత ప్రక్రియకు భారత్ సహకరిస్తుందని, అప్పటివరకూ ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేస్తున్న వారికి ఒకే రీతిన గుణపాఠం చెబుతుందని అన్నారు. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితిపై మాట్లాడుతూ, 370వ అధికరణ రద్దు తర్వాత ఉగ్రవాద ఘటనలు తగ్గాయని చెప్పారు.

## గంజాయ్ బ్యాచ్ ఆగడాలతో ప్రజల ఆందోళన

**విజయవాడ,నవంబర్ 17( వెలుతురు):**
విజయవాడలోని పశ్చిమ నియోజకవర్గంలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోతుంది. ముఖ్యంగా చిట్టి నగర్, వాగు సెంటర్, పంజా సెంటర్, శ్రీనివాస మహల్, సాయిరాం థియేటర్, రైల్వే యార్డ్ లాంటి ప్రాంతాల్లో ఈ బ్యాచ్ బహిరంగంగానే గంజాయి సేవిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనే జరుగుతున్న ఈ ఘటనలపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ గంజాయి ఎందుకు సేవిస్తున్నారని ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు దిగుతున్నట్లు చెప్పుకొచ్చారు. బండ్ల సీటు కవర్లు కత్తిరించడం, ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడటం లాంటివి చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఇక, విజయవాడలోని ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, స్టూడెంట్స్, మహిళలు, అమ్మాయిలు ఈ గంజాయి బ్యాచ్ చేసే ఆగడాలను తట్టుకోలేకపోతున్నామని తెలిపారు. రాత్రి సమయంలో వీరు గుంపులుగా తిరుగుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు.

## రెవెన్యూ సేవలపై ప్రత్యేకంగా దృష్టిసారించండి

**- పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్లపై అవగాహన**

**- పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలి**

**- జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ**

**విజయవాడ,నవంబర్ 17( వెలుతురు):**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని.. ముఖ్యంగా రెవెన్యూ శాఖ అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం జేసీ ఇలక్కియ మాట్లాడుతూ.... పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ సేవలు పారదర్శకంగా అందించాలని, అవగాహన కల్పించాలని చెప్పారు. ఎ÷-లోచార్టు ప్రకారం దరఖాస్తుల పక్రియ గ్రామ సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్ల నుంచి ప్రారంభమయ్యేలా డివిజన్, మండల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా, పూర్తి పారదర్శకంగా ఈ పక్రియను నిర్వహించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, అదే సమయంలో అర్జీదారుడికి సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. ÷రిళిమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు మొత్తం 160 అర్జీలు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు 50 అర్జీలు వచ్చాయి. పోలీస్ శాఖకు 23, విభిన్న ప్రతిభావంతుల శాఖకు 13, పంచాయతీరాజ్‌కు 12, పురపాలక శాఖకు 11 అర్జీలు రాగా విద్య, డీఆర్‌డీఏ విభాగాలకు తొమ్మిది చొప్పున అర్జీలు వచ్చాయి. ఆరోగ్య శాఖకు 6, సర్వేకు 4, విద్యుత్ శాఖకు 4, కళాశాల విద్యకు 3, గృహ నిర్మాణం 2, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్‌కు 2 అర్జీలు రాగా వివిధ శాఖలకు సంబంధించి 12 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఎం. లక్ష్మీనరసింహం, జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## గోవాలో 20న అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

### ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం

ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుండేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కారాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.





## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న హీరో సాయి దుర్గ తేజ్

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 17 :**
మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం ఆయన స్వామిని సేవించుకున్నారు . ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు ఎన్నో రోజులుగా పెళ్లిపై వస్తున్న రూమర్స్ లకు చెక్ పెట్టారు తేజ్, మంచి సినిమాలు గొప్ప జీవితం ఇచ్చిన దేవుడికి కృతజ్ఞతలు తెలిపేందుకే తిరుమల వచ్చానన్నారు. ప్రస్తుతం ఆయన సంబరాల ఏటిగట్టు అనే మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇది వచ్చే సంవత్సరం విడుదల కానుంది. ఈ మూవీని రోహిత్ కెపి తెరకెక్కిస్తున్నారు, ఐశ్వర్య లక్ష్మి కథానాయక నటిస్తుంది.



## శివ వైబ్స్ క్రియేట్ చేస్తున్న నాగ్

అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున. ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



## డిసెబర్ 25న దండోరా

విలక్షణ నటులు శివాజీ, నవదీప్, నందు, బిందు మాధవి కాంబోలో తెరకెక్కిన చిత్రం 'దండోరా' . రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. అన్నికార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లకు వచ్చేందుకు రెడీ అయింది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా సోమవారం ఉదయం ఈ చిత్రం టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే ఫక్తు తెలంగాణ మాండలికంలో వ్యంగ్యంగా తెరకెక్కించిన చిత్రంగా తెలుస్తోండగా, ముఖ్యంగా నాలుగు పుస్తకాలు చదివి లోకమంతా తెలిసినోడి లెక్క మాట్లాడకు... నీకు తెలియని లోకం ఇంకోటి ఉంది అంటూ సాగే డైలాగులు, సన్నివేశాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. మీరూ ఓ లుక్కేయండి. గతంలో నేషనల్ అవార్డ్ దక్కించుకున్న చిత్రం 'కలర్ ఫోటో',ఆపై నవ్వులు పూయించిన 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని ఈ 'దండోరా' చిత్రాన్ని నిర్మించారు. మురళీ కాంత్ దర్శకత్వం వహించాడు. మార్క్ కె. రాబిన్ సంగీతం అందించాడు.




## హీరోగా ఎంట్రీ ఇస్తున్న రమేశ్ బాబు తనయుడు

ఘట్టమనేని కుటుంబం నుంచి మూడో తరం హీరో ఎంట్రీకి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు సోదరుడు దివంగత రమేష్ బాబు తనయుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయం అవుతున్న విషయం తెలిసిందే. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి సినిమాలకు దర్శకత్వం వహించిన అజయ్ భూపతి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతుండగా, సినిమా నుంచి మరో ఆసక్తికర అప్డేట్ బయటకు వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ అధికారికంగా కన్ఫర్మ్ అయ్యింది. ఇది ఆమెకు తొలి తెలుగు చిత్రం. ఈ సందర్భంగా టీం ప్రత్యేక పోస్టర్ విడుదల చేస్తూ రషాకు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది. కొద్ది రోజులుగా ఆమె నటిస్తుందంటూ ప్రచారం జరుగుతుండగా, సోమవారం విడుదలైన పోస్టర్‌తో దీనికి



అధికారిక క్లారిటీ వచ్చింది. 'ంః4' పేరుతో ప్రచారం జరుగుతున్న ఈ ప్రాజెక్ట్ నవంబర్ నెలలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. బాలీవుడ్‌లో రషా అరంగేట్రం చేసియగా, అప్పుడు 'ఆజాద్' సినిమాలో ఒకే ఒక్క స్పెషల్ సాంగ్‌తోనే ఆమె ఓవర్‌నైట్ స్టార్ అయింది. ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్‌మెంట్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు అదే జోష్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. జయకృష్ణ ఘట్టమనేనిని న్యూ ఏజ్ లవ్ స్టోరీతో ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నారు. తిరుపతి ? చిత్తూరు నేపథ్యంతో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రిలీజ్ చేసిన కాన్సెప్ట్ పోస్టర్ కూడా ఈ విషయాన్నే స్పష్టం చేసింది. ఈ చిత్రం తెలుగు సినిమాల్లో కొత్త ట్రెండ్‌ను సెట్ చేసేలా ఉంటుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ అశ్వినీదత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. 'రాజకుమారుడు'తో మహేష్ బాబును హీరోగా పరిచయం చేసిన అశ్వినీదత్, ఇప్పుడు ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మూడో తరం హీరోను కూడా పరిచయం చేయడం విశేషం. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'శ్రీనివాస మంగాపురం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందని మూవీ వర్గాలు చెబుతున్నాయి.

## తన ఫోటోలతో ఫేక్ సోషల్ అకౌంట్లు

### సైబర్ మోసాలపై నటి అదితి రావు హైదరీ ఆందోళన

నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు,



ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు. ఈ రోజు కొంతమంది నాకు చెప్పిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. వాట్సాప్‌లో నా ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో 'ఫోటోషూట్' కోసం మెసేజులు పంపుతున్నారు. అవి నేను పంపినవి కావు. నేను ఎప్పుడూ నా పర్సనల్ నంబర్‌ను వర్క్ కోసం ఉపయోగించను. నా అధికారిక పనులు అన్నీ నా టీమ్ ద్వారానే జరుగుతాయి. అలాంటి మెసేజులు వస్తే వెంటనే నా జీసరఃఈనీనిని।ఃబి టీమ్‌కి తెలియజేయండి. నాకు ఎప్పుడూ అండగా నిలిచే అభిమానులకు ధన్యవాదాలు, అని అదితి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లతో మోసాలకు గురవుతున్న సందర్భంలో, ఇప్పుడు అదితి పేరు, ఫోటోలతో కూడా మోసగాళ్లు దోపిడీకి ప్రయత్నాలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అభిమానులు, ఫోటోగ్రాఫర్లు ఇలాంటి నకిలీ మెసేజులను నమ్మవద్దని ఆమె స్పష్టం చేశారు. ఇక అదితి రావు హైదరి కొద్ది రోజు క్రితం సిద్దార్థ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ జంట ప్రస్తుతం వైవాహిక జీవితంతో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతుంది.

### పుష్పను పోలిన మలయాళీ మూవీ

## విలాయత్ బుద్ధ

### దీంతో సంబంధం లేదన్న పృథ్వీరాజ్ సుకుమారన్

పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'విలాయత్ బుద్ధ' మూవీలో పృథ్వీరాజ్ డబుల్ మోహన్ అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అందులో ఈ హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో కనిపించారు. దీంతో ఈ సినిమా 'పుష్ప'ను ప్రేరణగా తీసుకొని రూపొందించారంటూ వార్తలు మొదలయ్యాయి. తాజాగా ఆ వార్తలపై పృథ్వీరాజ్ స్పందించారు. పుష్ప సినిమా రాకముందే 'విలాయత్ బుద్ధ'ను ప్రారంభించాం. కానీ, ఈ చిత్రం రాక ఆలస్యమైంది. మేం దీని ప్రణాళికలు వేసుకున్నప్పటికి ఎర్రచందనం స్మగ్లింప్‌పై ఒక్క సినిమా కూడా రాలేదు. నిర్మాణంలో ఉందని కూడా తెలీదు. దురదృష్టవశాత్తూ 'విలాయత్ బుద్ధ' పూర్తికావడానికి ముందే పుష్ప రెండు భాగాలు వచ్చి సంచలనం సృష్టించాయి. ఈ రెండు చిత్రాలు స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంతో తెరకెక్కడంతో రెండూ ఒకేలా అనిపిస్తున్నాయి. కానీ, డబుల్ మోహన్ పాత్రకు పుష్పకు ఎలాంటి సంబంధం లేదని పృథ్వీరాజ్ తెలిపారు. జయన్ నంబియార్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. అనుమోహన్, ధ్రువన్, వినోద్‌థామస్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఎవరు వచ్చారు? మాస్ ఎంట్రీలో వస్తున్నాడే మన హీరో డబుల్ మోహన్.. అతనొక దొంగ. ఇక్కడ చాలామంది అతన్ని శాండల్ మోహన్ చిన్న వీరప్పన్ అని పిలుస్తారు అంటూ సాగిన ట్రైలర్ హీరో మాస్ యాక్షన్ సన్నివేశాలతో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది.



# తెలంగాణ పోలీసుల కృషి అభినందనీయం

**- సజ్జనార్‌ను కలిసి అభినందించిన నాగార్జున**



**హైదరాబాద్,నవంబర్17( వెలుతురు):**

పైరసీని అరికట్టేందుకు తెలంగాణ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ సినీనటుడు నాగార్జున అన్నారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్‌తో సినీ ప్రముఖుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. డిజిటల్ అరెస్ట్ గురించి నాగార్జున మాట్లాడుతూ తమ కుటుంబంలోనూ ఒకరిని సుమారు రెండు రోజులుపాటు నిర్బంధించారని తెలిపారు. పోలీసులకు సమాచారం ఇచ్చేలోపు వారు తప్పించుకున్నారన్నారు. తెలంగాణ పోలీసులకు అభినందనలు. ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన తర్వాత చెన్నై నుంచి నా స్నేహితుడు ఫోన్ చేసి ఇక్కడ మేం చేయలేనిది అక్కడ మీరు చేశారన్నాడు. కేవలం రూ.20కోట్ల కోసం నిందితులు ఇదంతా చేయడం లేదు. పైరసీ వెనుక అంతర్జాతీయ ముఠా ఉంది. 50లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా వారికి చేరింది. ఇది బిగ్ ట్రాప్. ఉచితంగా సినిమాలు చూపించాలనేది వారి ఉద్దేశం కాదు. దీనిలో రూ.వేల కోట్లు దోచేసే పెద్ద ప్లాన్ ఉంటుంది. సినిమాలు ఫ్రీగా చూస్తున్నామని అనుకోవద్దు.. దాని వెనుక ఉన్న పెద్ద మోసాన్ని గమనించాలని నాగార్జున అన్నారు. తెలంగాణ పోలీసులు సినీ పరిశ్రమకు చెందిన వారి పరిస్థితి మరికొంత మెరుగుపడేలా చేశారని నిర్మాత సురేశ్‌బాబు అన్నారు. పైరసీ సినిమాలు చూడొద్దని.. ఏదీ ఉచితంగా రాదని చెప్పారు. మన డేటా వారి వద్ద ఉండటంతో ఎన్నో నేరాలకు పాల్పడతారన్నారు. ఉచితంగా సినిమా చూడటం వల్ల ఇవన్నీ జరుగుతాయని సురేశ్‌బాబు అన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల కృషి అభినందనీయం

**- అభినందించిన హోం స్పెషల్ సెక్రటరీ ఆనంద్**



**హైదరాబాద్,నవంబర్17( వెలుతురు):**

ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి ని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. పోలీసులకు దమ్మేంటే తనను పట్టుకోవాలని కొన్ని రోజుల ముందు ఇమ్మడి రవి సవాల్ చేశాడు. ఆయన కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇమ్మడి రవి అరెస్ట్‌పై తెలంగాణ రాష్ట్ర హోం శాఖ స్పెషల్ సీఎస్ సీవీ ఆనంద్ స్పందించారు. రవి అరెస్ట్‌పై సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీవీ ఆనంద్ ట్వీట్ పెట్టారు. దమ్మేంటే పట్టుకోండి అన్నోడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారని సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు అభినందనలు తెలిపారు. ఇమ్మడి రవిని పట్టుకోవడానికి జూన్ నుంచి సైబర్ క్రైమ్ టీమ్ రేయింబవళ్లు కష్టపడిందని ప్రశంసించారు. రవిని తప్పా ఈ పైరసీకి సంబంధించిన వాళ్లందరినీ పట్టుకుందని గుర్తుచేశారు. దమ్మేంటే పట్టుకోండని పోలీసులకు సవాలు విసిరి, బెదిరించిన వ్యక్తిని ఇప్పుడు అరెస్టు చేశారని కొనియాడారు. డీసీపీ కవిత, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు సీవీ ఆనంద్.

# సౌదీ ఘటనపై జై శంకర్ దిగ్భ్రాంతి



**న్యూఢిల్లీ,నవంబర్17( వెలుతురు):**

సౌదీ అరేబియాలోని మదీనాలో భారతీయ పౌరులకు జరిగిన ప్రమాదంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు జై శంకర్. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెడ్డాలోని కాన్సులేట్ ఈ ప్రమాదంలో ప్రభావితమైన భారతీయ పౌరులు, కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని జై శంకర్ ప్రార్థించారు.

# అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

**- హైదకోర్టు ఆదేశాలతో హైడ్రా చర్యలు**



**హైదరాబాద్,నవంబర్17( వెలుతురు):**

భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో గచ్చిబౌలిలో సోమవారం భారీ కూల్చివేతలు చేపట్టారు. ఎఫ్‌సీఐ లే అవుట్‌లో అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ భవనాలను నేలమట్టం చేశారు. హైడ్రాలిక్ జాక్ క్రషర్‌తో నిర్మాణాలను కూల్చివేశారు. తమ ప్లాట్లను ఆక్రమించి సంధ్యా శ్రీధర్ రావు రోడ్లు వేశారని తెలంగాణ హైకోర్టును బాధితులు ఆశ్రయించారు . ఈ క్రమంలో సంధ్యా శ్రీధర్ రావు అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది హైకోర్టు. న్యాయస్థానం ఆదేశాలతో హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే, అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దూకుడుతో ముందుకెళ్తున్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వస్తే శరవేగంగా చర్యలు చేపడుతున్నారు. హైడ్రా అధికారులు తమకు అండగా నిలవడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సినీ కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న పైరసీకారులు

**- ఐబొమ్మ రవి అరెస్‌తో అప్రమత్తం కావాలి**

**- పైరసీ ద్వారా వ్యక్తిగత సమాచారం కూడా చోరీ**

**- కమిషన్‌ను కలిసి అభినందించిన చిరంజీవి తదితరులు**

**హైదరాబాద్,నవంబర్17( వెలుతురు):**

సినీ ఇండస్ట్రీ మీద చాలామంది ఆధారపడి ఉన్నారని వాళ్ల కష్టాన్ని దౌర్జన్యంగా దోచుకుంటుంటే బాధగా ఉంటుందని చిరంజీవి అన్నారు. ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ నేపథ్యంలో తాజాగా సినీ ప్రముఖులు హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో భేటీ అయ్యారు. ఈ మీటింగ్ అనంతరం చిరంజీవి మాట్లాడారు. అంతకుముందు సౌదీ ప్రమాదంలో మృతులకు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఎన్నో ఏళు ్లగా ఈ పైరసీ నుంచి ఎలా తప్పించుకోవాలని ఆలోచిస్తూనే ఉన్నాం. ఇండస్ట్రీ మీద పరోక్షంగా, ప్రత్యక్షంగా లక్షల మంది ఆధారపడి ఉన్నారు. లైట్‌బాయ్ దగ్గర నుంచి పెద్దపెద్ద డైరెక్టర్ల వరకూ ఇండస్ట్రీపై ఆధారపడి ఉన్నారు. ఇంతమంది కష్టాన్ని ఒకడు దౌర్జన్యంగా దోచుకోవడం.. తిరిగి పోలీసులకే సవాలు విసరడాన్ని తట్టుకోలేకపోయాం. ఇలాంటి సమయంలో గత సీపీ సీవీ ఆనంద్ అనంతరం సజ్జనార్ చాలా కృషి చేసి నిందితుడిని పట్టుకున్నారు. ఈ కేసులో పనిచేసిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ప్రజలు కూడా



సినిమా తమదిగా భావించాలి, పైరసీ చూడొద్దు. ఈ ఏడాది కూడా చాలా సినిమాలు పైరసీ చేశారు. దీనివల్ల ఎంతో నష్టం జరిగింది. త్వరలో రాజమౌళి గొప్ప సినిమా తీయనున్నారు. అప్పుడు మన ఖ్యాతి ఖండాంతరాలు విస్తరిస్తుంది. ఆ సమయంలోను పైరసీ పెనుసవాలుగా ఉంటుంది. ఇండస్ట్రీ బాధను అర్థం చేసుకున్నందుకు పోలీసులను అభినందిస్తున్నట్లు చిరంజీవి అన్నారు. పోలీసులకు ధన్యవాదాలు. ఇది సినిమాలో సూపర్ హిట్ సన్నివేశంలా ఉంది. విలన్ ఛాలెంజ్ చేస్తే రెండు నెలల తర్వాత హీరో అతడిని కటకటాల వెనక వేసినట్లు ఉంది. భస్మాసురుడి హస్తంలా తన తలమీద తనే చేయిపెట్టుకున్నాడు. పోలీసులతో ఆటలొద్దు. ఈ సందర్భంగా ఒక్కటే చెప్పాలనుకుంటున్నా.. ఏదీ ఉచితంగా రాదు. ఒకవేళ అలా వస్తే దాని వెనక పెద్ద ప్రమాదం పొంచి ఉంటుంది. అది చావు వరకూ తీసుకెళ్తుంది. 'సినిమాలేగా ఏముంది ఫ్రీగా చూస్తున్నాం' అని అందరూ అనుకుంటున్నారు. పైరసీ చేసే వాళ్లేం సంఘసేవ చేయడం లేదు. పెద్దపెద్ద సర్వర్లు ఉపయోగించి పైరసీ చేస్తున్నారు. దానికి డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది? మేము వాళ్లకు డబ్బులు ఇవ్వడం లేదు.. మా సినిమాలను పైరసీ చేసి సంపాదిస్తున్నారు. అంటే మీరు ఇస్తున్నారు. మీ వ్యక్తిగత డేటాను అమ్మడం వల్ల ఇస్తున్నారు. ఈ పర్సనల్ డేటా అంటే చాలా మందికి తెలియకపోవచ్చు. మీ పేరు, ఫోన్ నంబర్, ఆధార్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ ఉంటే చాలు మీరు సైబర్ బారిన పడతారు. ఈ డేటాను క్రిమినల్స్‌కు అమ్ముతున్నారు. మీరు నంబరే కదా అని ఎంటర్ చేస్తున్నారు. దాని మూలంగా ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి. డబ్బులు పోవడమే కాదు.. ప్రాణాలు పోయే వరకూ వెళ్తోంది. ఈ పైరసీ వల్ల మాకంటే మీరే ఎక్కువ నష్టపోతున్నారు. అర్థం చేసుకోండి. ఇలాంటి పైరసీ వెబ్‌సైట్లలో ఉచితంగా సినిమాలు చూసి ఇబ్బందుల్లో పడకండని రాజమౌళి సినీ అభిమానులకు సూచించారు.

# విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం లేదు

**- ఎపి ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల**

**అమరావతి,నవంబర్17( వెలుతురు):**

విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించినట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం ఇటీవల ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఇది కార్మికుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాలు చెల్లిస్తామని ఆ సర్క్యులర్‌లో యాజమాన్యం



పేర్కొన్నట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి. దీని వల్ల నష్టపోతామని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. దాంతో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు(సోమవారం) ఉక్కు కార్యాలయం ముట్టడికి కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. స్టీల్ ఎ÷-లాంట్‌ను ప్రైవేటీకరణ చేసేది లేదని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. తాజాగా విశాఖ ఉక్కు యాజమాన్యం తీసుకొచ్చిన ఆదేశాలతో ప్రస్తుతం ఈ వివాదం రేగింది. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో తమందరికీ యాజమాన్యం పూర్తి జీతాలు అందజేసిందని కార్మిక సంఘాలు చెబుతున్నాయి. నవంబర్ నుంచి మాత్రం అందుకు భిన్నంగా జీతాలు చెల్లింపు ఉంటుందని యాజమాన్యం చెబుతోందని కార్మిక సంఘాలు అంటున్నాయి. ఉత్పత్తికి అనుగుణంగానే జీతాల చెల్లింపులు ఉంటాయని సంస్థ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేయడంపై వారంతా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నిర్ణీత లక్ష్యానికి అనుగుణంగా 100 శాతం ఉత్పత్తి జరిగితేనే 100 శాతం జీతాలు ఇస్తామని యాజమాన్యం ఉత్తర్వుల్లో పేర్కొందని చెబుతున్నారు. దాని వల్ల తాము నష్టపోవాల్సి వస్తుందని వాపోతున్నారు కార్మికులు. ముడి పదార్థాలు సరిగ్గా అందుబాటులో లేవని.. తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల లక్షిత ఉత్పత్తి సాధించడం సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ముడి సరకు అందుబాటులో ఉండి.. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉంటే.. ఉత్పత్తి సాధ్యమవుతుందని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. అలాంటి వేళ.. ప్రభుత్వం విశాఖ ఉక్కుపై కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com